పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 142 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 23-8-2026 పేజీలు 12 వెల 5/-

## క్రీడలు..డిజిటల్.. గవర్నెన్స్

**వికసిత్ భారత్-2047 కోసం 23 సూత్రాల కార్యక్రమం రెడీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 22: మీడియా టుడే**
దేశీ డిజిటల్ మాధ్యమాలకు ఊపునిచ్చేలా 23 సూత్రాల కార్యక్రమాన్ని(రోడ్ మ్యాప్) ప్రధాని మోదీ సిద్ధం చేశారు. 2036లో భారత్‌లో జరిగే ఒలింపిక్స్ లక్ష్యంగా రాబోయే పదేళ్ల కాలానికి కార్య ప్రణాళికను ఆమోదించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యసాధనలో యువత, పాఠశాలలు, వ్యవస్థలు.. చివరకు సీనియర్ సిటిజన్లను కూడా భాగం చేస్తూ, దానిని ఓ జన బాహుళ్య కార్యక్రమంగా మార్చాలని ప్రధాని ఆశిస్తున్నారు. 23 సూత్రాల కార్యక్రమంలో ఈ అంశాలను, లక్ష్యాలను పొందుపరిచారు. దీనిపై ఓ జాతీయ న్యూస్ చానల్ కథనం ప్రసారం చేసింది. దానిని అనుసరించి.. అన్ని విభాగాల కార్యదర్శులతో గత నెల ప్రధాని మోదీ సమావేశమయ్యారు. దీనికి కొనసాగింపుగా 23 సూత్రాల కార్యక్రమంపై కార్యదర్శులకు క్యాబినెట్ కార్యదర్శి లేఖ రాశారు. ఆటలకు అగ్ర తాంబూలం: క్రీడలకు దేశంలో పెరిగిన ఆదరణను ప్రభుత్వం గుర్తించింది.

# హైదరాబాద్‌లో కేంబ్రిడ్జి విద్య

## తెలంగాణ-కేంబ్రిడ్జి వర్సిటీల మధ్య ప్రత్యేక సహకార వ్యవస్థ

**కేంబ్రిడ్జి వర్సిటీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చలు**

**లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ, క్రీడా రంగాల్లో భాగస్వామ్యానికి లివర్‌పూల్ ఆసక్తి**

**అక్టోబరులో రాష్ట్రానికి రానున్న లివర్‌పూల్ సిటీ అభివృద్ధి విభాగ బృందం**

**భాగ్యనగరంలో స్టడీ సెంటర్ ఏర్పాటుపై 'ఇంపీరియల్' ప్రతినిధుల హామీ**



**హైదరాబాద్, ఆగస్టు 22, మీడియా టుడే**
ప్రతిష్ఠాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ విద్య.. ప్రపంచ ప్రఖ్యాత ఇంపీరియల్ కాలేజ్ స్వల్పకాలిక కోర్సులు.. మన రాజధాని హైదరాబ్క?లో అందుబాటులోకి వచ్చే దిశగా అడుగులు ముందుకుపడ్డాయి. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించడం, పరిశోధన, వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం కల్పించడం, కొత్త స్టార్టప్‌ల అభివృద్ధి వంటి అంశాల్లో.. తెలంగాణ ప్రభుత్వం, కే ంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసేందుకు వీలుగా ఒక ప్రత్యేక సహకార వ్యవస్థ ఏర్పాటుకానుంది. సీఎం రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనలో భాగంగా శనివారం లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీని సందర్శించారు. తెలంగాణ రైజింగ్ అధికారిక ప్రతినిధి బృందంతో కలిసి వర్సిటీ ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంలో భాగస్వాములు కావాలని కోరారు. కేంబ్రిడ్జ్ జడ్జ్ బిజినెస్ స్కూల్‌లో భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మార్కెటింగ్ చైర్ ప్రొఫెసర్ జైదీప్ ప్రభు, అదే సంస్థకు చెందిన ప్రొఫెసర్ వెంకట సిరీష్ గండికోట, 'ఫ్రూగల్ ఏఐ' కో-చైర్ తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న అవకాశాలపై వారు సానుకూలంగా స్పందించారు. కేంబ్రిడ్జ్‌తో తెలంగాణ భాగస్వామ్యానికి ఈ చర్చలు కొత్త మార్గం చూపనున్నాయని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## బీసీఐ చైర్మన్.. భారీగా అక్రమాలు!

**ట్రస్టును కాదని మరో ట్రస్టు**

**150 కోట్ల బదిలీకి యత్నాలు**

**మనన్ మిశ్రా వైదొలగాలి**

**బీసీఐ కో-చైర్మన్ సదాశివరెడ్డి**



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:మీడియా టుడే**
నల్సార్ విశ్వవిద్యాలయం న్యాయ విద్యార్థులపై చర్యలకు ఆదేశించి, తీవ్ర వ్యతిరేకత రావడంతో వెనక్కి తీసుకున్న బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) చైర్మన్, బీజేపీ ఎంపీ మనన్‌కుమార్ మిశ్రా మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆయన బీసీఐని వ్యక్తిగత ఆస్తిలా మార్చేసుకున్నారని, భారీగా అక్రమాలకు పాల్పడ్డారని బీసీఐ కో-చైర్మన్, సీనియర్ న్యాయవాది వైఆర్ సదాశివరెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. బీసీఐ చైర్మన్ పదవికి 15 రోజుల్లోగా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ లేఖ రాశారు. ఎంతో ఆవేదనతో ఈ లేఖ రాస్తున్నానని.. ఇప్పటికీ మౌనంగా ఉంటే దేశవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు తనపై పెట్టుకున్న విశ్వాసానికి ద్రోహం చేసినవాడిని అవుతానని పేర్కొన్నారు. "మనన్‌కుమార్ మిశ్రా బీసీఐని ఆయన వ్యక్తిగత ఆస్తిలా మార్చేశారు. బీసీఐ ట్రస్టును నిర్వీర్యం చేశారు. తాను ఎంచుకున్న కొందరితో 2020లో 'బీసీఐ ట్రస్ట్ పెరల్ ఫస్ట్'ను ఏర్పాటు చేశారు.

## గీత దాటితే వేటే.. కూతురి వ్యాఖ్యల్ని సురేఖ ఖండించాల్సింది: మల్లు రవి

**మంత్రిగా సురేఖ తన కూతురి వ్యాఖ్యల్ని ఖండించాల్సింది**

**చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలనూ చూశాం**

**మేఘారెడ్డి వివరణ తీసుకుంటాం**

**రాజగోపాల్‌రెడ్డి విషయంలో నిబంధనల ప్రకారం వెళతాం: మల్లు రవి**



**హైదరాబాద్, ఆగస్టు 22 మీడియా టుడే**
కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించే నేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి అన్నారు. ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ శనివారం గాంధీభవన్‌లో సమావేశమైంది.

## ఎంజీ నరేగా అద్భుత పథకం: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఆగస్టు 22: మీడియా టుడే**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎంజీ నరేగా) స్థానంలో కొత్త చట్టం వచ్చిన నేపథ్యంలో గతంలో అమలైన పాత పథకంపై సుప్రీంకోర్టు ప్రశంసలు కురిపించింది. ఎంజీ నరేగా ప్రయోజనకరమైన, సమర్థ పథకమని అభివర్ణించింది. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో అద్భుత పనితీరును కనబర్చిందని.. ఇది ఉచితంగా ప్రయోజనాలు అందించే పథకం కాదని, కార్మికుల శ్రమదోపిడీకి తావు లేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పేర్కొంది. సామాజిక కార్యకర్త అరుణారాయ్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. నరేగా కింద ఆలస్యమైన వేతనాలను పరిహారంతో కలిపి చెల్లించేలా కేంద్రాన్ని ఆదేశించాలని, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని పిటిషనర్ కోరారు.

# అనుమతి నిరాకరణ కొత్తేమీ కాదు

## విదేశీ పరిస్థితులకు అనుగుణంగానే ప్రముఖుల పర్యటనలపై నిర్ణయం

**రేవంత్ టూర్‌కు నిరాకరణపై కిషన్‌రెడ్డి**

**సీఎం రేవంత్‌కు మమ్దానీని కలవాల్సిన అవసరమేంటి ?: రాంచందర్‌రావు**

**హైదరాబాద్, ఆగస్టు 22,మీడియా టుడే**
ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల అధికారిక విదేశీ పర్యటనల విషయంలో అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చెప్పారు. నేతల పర్యటనకు అనుమతి ఇవ్వడమనేది దౌత్య నిబంధనలు, అంతర్జాతీయ భద్రత తదితర అంశాలతో ముడిపడి ఉంటుందని, ఇందులో రాజకీయ కక్ష సాధింపులు ఉండవని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించడంపై కిషన్‌రెడ్డి ఈ మేరకు స్పందించారు. ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రుల విదేశీ పర్యటనలకు కేంద్రం అనుమతి నిరాకరించడం ఇది కొత్తేం కాదని, యూపీఏ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పటికీ అమలులో ఉన్నాయని వివరించారు. తనకు కూడా నాలుగైదు సార్లు అనుమతి లభించలేదని, కెనడా, రష్యాల్లో మైనింగ్‌కు సంబంధించి జరిగిన సదస్సులకు హాజరు కాలేకపోయానని కిషన్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయలేకపోతున్న సీఎం రేవంత్ విదేశాల నుంచి కొత్త ఇంజనీరింగ్ కళాశాలలు తీసుకువస్తానని అనడం విడ్డూరంగా ఉందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. 22ఏ పేరిట నిషేధిత జాబితాలో చేర్చిన భూముల వ్యవహారంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాగా, సొంతూరిలో ఓటరు జాబితాలో పేరు లేకపోతే సంక్షేమ పథకాలు ఉండబోవంటూ సీఎం రేవంత్ చేసిన బెదిరింపు ప్రకటనల వల్ల హైదరాబాద్ ప్రజలు చాలా మంది తమ సొంతూరిలో ఓటరుగా నమోదు



చేసుకున్నారని ఆరోపించారు. ఎంఐఎం మెప్పు కోసం సీఎం చేసిన ఆ ప్రకటన వల్ల తన సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో 9.30లక్షల ఓట్లు తగ్గాయని కిషన్‌రెడ్డి తెలిపారు. పార్టీలో చర్చించాకే మంత్రి కొండా సురేఖ చేరికపై నిర్ణయం తీసుకుంటామని కిషన్‌రెడ్డి అన్నారు. కొండా సురేఖ బీజేపీలో చేరబోతున్నారు 'అట' .. అంటూ మీడియా ప్రస్తావించగా, 'అట'లకు తాను జవాబు చెప్పనని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కొండా సురేఖ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరుతానని ప్రకటించిన తర్వాతే స్పందిస్తానని చెప్పారు.

**అనుమతి నిరాకరణ సరైనదే : రాంచందర్‌రావు**
భారత్ పట్ల వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీని కలవాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఏమొచ్చిందో ప్రజలకు చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. రేవంత్ అమెరికా పర్యటనకు విదేశీ వ్యవహారాల శాఖ అనుమతి నిరాకరించడం సరైన చర్యే అని స్పష్టం చేశారు. భారత వ్యతిరేక శక్తుల ప్రతినిధులను, రాహుల్ గాంధీకి సైద్ధాంతిక గురువులుగా ఉన్న వ్యక్తులను కలిసేందుకే రేవంత్ అమెరికా పర్యటన తలపెట్టారనే విషయం ఇప్పుడు స్పష్టమవుతోందని పేర్కొంటూ ఓ ప్రకటన చేశారు. ప్రతిపాదిత అమెరికా పర్యటనలో జొహ్రాన్ మమ్దానీతో భేటీ ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆ వివరాలను అధికారిక షెడ్యూల్‌లో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు.

## పాలకులను నిలదీసే పత్రికా స్వేచ్ఛను స్వాగతిస్తాం

**విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలి**

**జర్నలిజమంటే వార్తలు కాదు.. పౌరులను తీర్చిదిద్దడం**

**'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్‌క్లబ్స్' సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**మహబూబ్‌నగర్, ఆగస్టు 22:మీడియా టుడే**
ప్రజాస్వామ్య మనుగడకు పాలకులను ప్రశ్నించే పత్రికా స్వేచ్ఛ అత్యంత కీలకమని, ఇలాంటి పత్రికా స్వేచ్ఛను స్వాగతిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విమర్శలను స్వీకరించే ధైర్యం ప్రభుత్వాలకు ఉండాలన్నారు. శనివారమిక్కడ జరిగిన 'ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్స్' సదస్సు లో ఆయన మాట్లాడారు. వివక్షను ప్రశ్నించడంలో పత్రికలు ప్రధాన పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సమాజంలో చోటుచేసుకునే సంఘటనలను రిపోర్ట్ చేయడమే కాకుండా, వాటి అంతరార్థాన్ని ప్రశ్నించాల్సిన బాధ్యత జర్నలిజంపై ఉందన్నారు. ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రామ్‌లీలా మైదానంలో ప్రసంగించిన రెండు రోజుల తర్వాత కొందరు అక్కడ 'శుద్ధీకరణ' కార్యక్రమాన్ని చేపట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఏఐసీసీ అధ్యక్షుడి విషయంలో ఇలాంటి శుద్ధీకరణ ఘటనలు చోటుచేసుకుంటే.. దేశంలో సమానత్వం, గౌరవం ఏ స్థాయిలో ఉన్నాయో ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేడ్కర్ చూపిన మార్గంలో మనం ఇంకా ఎంత దూరం ప్రయాణించాలో ఈ ఘటన తెలియజేస్తోందన్నారు. జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం కాదని, పౌరులను తీర్చిదిద్దడమని చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, వాయిస్ క్లోనింగ్ వంటి సాంకేతికతలతో పుకార్లు వ్యాపిస్తున్న పరిస్థితుల్లో జర్నలిస్టులకు అసలైన ఆయుధం విశ్వసనీయతనేనన్నారు. జర్నలిజాన్ని రక్షించాలంటే జర్నలిస్టులనూ రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల భద్రత, గౌరవం, ఉద్యోగ పరిస్థితులు, సంక్షేమంపై ఫెడరేషన్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సదస్సులో ద హిందూ పత్రిక మాజీ ఎడిటర్ ఎన్.రామ్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ సంగీత బారోచ్, కరవన్ పత్రిక ఎడిటర్ అనంతనాథ్ పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ 'ఆంధ్రజ్యోతి' ఫొటో జర్నలిస్టుకు అవార్డు**
ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రోత్సాహక బహుమతిని ఆంధ్రజ్యోతి మహబూబ్‌నగర్ ఫొటో జర్నలిస్టు గడ్డం రవికుమార్‌కు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అందజేశారు.

# గ్లోబల్ స్థాయిలో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణ

## - సిఎస్ సంజయ్ జాజు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 22: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. దేశంలోని వివిధ దేశాల రాయబారులు, హైకమిషనర్లకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని, ఆయా దేశాల్లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సీఎస్ సూచించారు. అదేవిధంగా, దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, శాస్త్ర--సాంకేతిక, వైద్య, విద్య, మౌలిక వసతులు తదితర రంగాల ప్రముఖులను సమ్మిట్‌లో పాల్గొనేలా ముందుగానే ఆహ్వానాలు పంపాలని ఆదేశించారు. సమ్మిట్‌ను సమర్థవంతంగా నిర్వహి ంచేందుకు అవసరమైన వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని, ప్రతి కమిటీకి స్పష్టమైన బాధ్యతలను అప్పగించి సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలోని వివిధ రంగాల సామర్థ్యాన్ని, పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా వివిధ రంగాలకు సంబంధించిన ఎక్స్ పో (జుఇజూశిం)లను ఏర్పాటు చేయాలని, వాటిలో ప్రముఖ కంపెనీలు, సంస్థలు భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ రైజింగ్ -- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు మార్గదర్శకత్వం అందించేందుకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నిపుణులతో కూడిన సలహా మండలి (గాఎజఅంశీఎ జశీబఅఎఅశ్రీ)ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించి, తెలంగాణను ప్రపంచస్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్టించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలను అత్యుత్తమ ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేస్తున్నాము

### పాలిటెక్నిక్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు - తెలంగాణ ప్రభుత్వం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 22:** పాలిటెక్నిక్ విద్యార్థులకు విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా పాలిటెక్నిక్ విద్యలో కొత్త కోర్సులు ప్రవేశపెట్టడంతో పాటు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులకు లేటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల విధానం యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది. శాఖ మార్పు వల్ల పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందికి సంబంధించిన సర్వీసు నిబంధనల్లో ఎలాంటి మార్పులు ఉండబోవని వెల్లడించింది. పాలిటెక్నిక్ కళాశాలలను అత్యుత్తమ ప్రమాణాలతో అప్‌గ్రేడ్ చేసేందుకు, అవసరమైన నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం వాటిని శక్తి శాఖతో అనుసంధానం చేసినట్లు పేర్కొంది. ఆధునిక సౌకర్యాలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను తీర్చిదిద్ది, కోర్సులు పూర్తి చేసిన తర్వాత వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు, అత్యుత్తమ వేతనాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పాలిటెక్నిక్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు



ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం భరోసా ఇచ్చింది.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

### ది ఇంటర్ జిల్లా విద్యాధికారిణి కల్పన



**మంథని, ఆగస్టు 22 (మీడియా టుడే)** విద్యతోనే ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని చదువు జ్ఞానాన్ని క్రమశిక్షణను పెంచి మంచి స్థానాన్ని అందిస్తుందని, పేదరికాన్ని జయించడానికి, దేశ అభివృద్ధికి విద్య ఒక్కటే ప్రధాన మార్గమని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అల్పాహార పథకం ట్రయల్ రన్ కార్యక్రమాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బూట్లు, బ్యాగులు, ఉచిత భోజనం వంటి సదుపా యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. విద్యార్థులు ప్రతిరోజూ కళాశాలకు హాజరై అధ్యాపకులు బోధించే విషయాలను శ్రద్ధగా విని విద్యలో రాణించాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. ఉష, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# భావి పౌరులను తీర్చిదిద్దే బాధ్యతాయుత మార్గం

### రాయినీగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా 'మాక్ అసెంబ్లీ

**గరిడేపల్లి ఆగస్టు 22 మీడియా టుడే**

మండల పరిధిలోని రాయిని గూడెం పాఠశాలపాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం, పౌర బాధ్యతలను నేర్పించడం ఎంతైనా అవసరమని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజి గౌడ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ --- "నేటి విద్యార్థులే రేపటి దేశ భావి పౌరులు. చదువుతో పాటు దేశ పాలనా వ్యవస్థ, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు చిన్నతనం నుంచే స్పష్టమైన అవగాహన ఉండాలి. శాసనసభల నిర్వహణ, ప్రజాప్రతినిధుల బాధ్యతలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఇలాంటి మాక్ అసెంబ్లీలు ఎంతో దోహదప డతాయి. చిన్న వయసులోనే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకోవాలి" అని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజాప్రతినిధుల పాత్రల్లో ఒదిగిపోయి ప్రదర్శించిన తీరు సభను విశేషంగా ఆకట్టుకుంది: ?సభను శాసించిన విద్యార్థులు: ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, ఎమ్మెల్యేలు మరియు స్పీకర్ పాత్రల్లో విద్యార్థులు అద్భుతంగా రాణించారు.?ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చ: ప్రజా సమస్యలను ప్రస్తావించడం, విపక్షాల ప్రశ్నలకు పాలకపక్షం సమాధానాలు ఇవ్వడం, నిరసనలు తెలపడం వంటి అంశాలను విద్యార్థులు ఎంతో సమయస్ఫూర్తితో ప్రదర్శించారు.?పెంపొందే నైపుణ్యాలు: ఈ తరహా కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆకట్టుకునే సంభాషణా చాతుర్యం, సామాజిక స్పృహ మరియు ప్రజాస్వామ్య విలువలపై స్పష్టత పెరుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు.?విజ్ఞానంతో పాటు వినోదాన్ని పంచుతూ, రేపటి తరం బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఈ



మాక్ అసెంబ్లీ ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ కొనియాడారు.?ఈ కార్యక్రమంలో జెడ్పీ ఉపాధ్యాయులు జానకి రెడ్డి, బుర్రా వెంకటేశ్వర్లు, నరసింహారావు, పీఈటీ ప్రదీప్, కల్పన, శాంత కుమార్ తదితరులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# సేవా దృక్పథంతో మెగాస్టార్ జన్మదిన వేడుకలు

### అబ్బిరెడ్డిగూడెంలో మిన్నంటిన అభిమానుల కోలాహలం




**గరిడేపల్లి, ఆగస్టు 22 మీడియా టుడే**

?కథానాయకుడిగా కోట్లాది మంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచి, సేవా దృక్పథంతో సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెంలో అభిమానులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గోలి హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చిరంజీవి ఆశయాలకు అనుగుణంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.?ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పలకలు మరియు ఇతర విద్యా సామగ్రిని ఘనంగా పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ మాట్లాడుతూ సినీ రంగంలో తనదైన శైలిలో అపారమైన అభిమాన గణాన్నే కాకుండా, బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా సంస్థలతో చిరంజీవి సమాజానికి ఎనలేని సేవలు అందిస్తున్నారు. ఆ మహోన్నతమైన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మా బాధ్యత. కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, పేద విద్యార్థులకు అండగా నిలవడం ద్వారా మా అభిమానాన్ని సేవా రూపంలో చాటుకుంటున్నాం. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడమే ఆయనకు ఇచ్చే అసలైన కానుక" అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం గౌరవ అధ్యక్షుడు తోడేటి వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ యడవెల్లి కమలమ్మ ఉపేందర్ రెడ్డి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి రేసులో సామిడి గోపాల్ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 22 న్యూస్ :



కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కొత్త అధ్యక్షుడి నియామకానికి సంబంధించి అభిప్రాయ సేకరణ, ఆశావహుల నుంచి బయోడేటాల స్వీకరణ కార్యక్రమం ఈరోజు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ సెక్రటరీ మోహన్, అబ్జర్వర్లు, టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి, శ్రీనివాస్ రావు తదితరులు హాజరయ్యారు. అలాగే మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి మధు యాష్కీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి తన బయోడేటాను పార్టీ ఇన్‌చార్జిలకు అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో తనకు ఉన్న 26 సంవత్సరాల సీనియార్టీ, పార్టీ కోసం తాను చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తనకు ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా అధ్యక్ష పదవికి తనకు అవకాశం కల్పిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి హిల్స్ డివిజన్-58 కాంగ్రెస్ నాయకులు, జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను దేశంలోనే అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

### స్కూల్ ఎడ్యుకేషన్ మరియు టి-సాట్ మధ్య ప్రత్యేక అవగాహన ఒప్పందం

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 22:**

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అన్నివేళలా అన్ లైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో స్కూల్ ఎడ్యుకేషన్ మరియు టి-సాట్ మధ్య ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఒప్పంద పత్రాలపై డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను దేశంలోనే అత్యంత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు డిజిటల్ లెర్నింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని నవీన్ నికోలస్,వేణుగోపాల్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. డిజిటల్ కంటెంట్ ప్రసారాల విషయంలో ఎంఓయూ ఫలితంగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు టి-సాట్ మధ్య కార్యక్రమాల ప్రసారాల విషయంలో స్పష్టత వస్తుందని భావించారు. తొమ్మిది, పదవ తరగతి పిల్లలకు సాయంత్రం వేళల్లో డిజిటల్ పాఠ్యాంశాలు ప్రసారం చేయడం, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 28 వేల పాఠశాలల్లో చదువున్న విద్యార్థుల తల్లిదండ్రులతో సీఎం రేవంత్ రెడ్డి 'ముఖాముఖి', ' మా జిల్లా మా పాఠశాల' పేరుతో డీఈవోలు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమం, ఉపాధ్యాయుల కోసం 'టి.ఎల్.ఎమ్' మేళా వంటి ప్రత్యేక కార్యక్రమాలు ఇక నుండి టి-సాట్ వేదికగా ప్రసారం చేసుకునేందుకు ఎంఓయూ ఉపయోగపడుతుందని నవీన్ నికోలస్,వేణుగోపాల్ రెడ్డి భావించారు. డిజిటల్ ప్రసారాలకు సంబంధించిన ప్రతి కార్యక్రమాన్ని టి-సాట్ ద్వారా నిర్వహించే విధంగా సమగ్ర శిక్ష, ఎస్.ఇ.ఆర్.టి తదితర విభాగాలు తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ నవీన్ నికోలస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంఓయూ కార్యక్రమంలో సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ అడిషనల్ డైరెక్టర్ పీవీ శ్రీహరి, టి-సాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండీ సాధిక్, జనరల్ మేనేజర్ లింగారెడ్డి, ప్రాజెక్ట్ జేడీలు, కో-ఆర్డినేటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 22-ఏ భూముల జాబితాలో అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22):** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శనివారం, నాగర్ కర్నూల్ జిల్లాలో 22-ూ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలు, తప్పుడు నమోదులు మరియు అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ, భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు నాయకత్వంలో జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. డిమాండ్లు:-22-ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమ చేర్పులు, అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సమగ్ర విచారణ జరిపించాలి. గత ప్రభుత్వ కాలం నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని మార్పులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి. తప్పుడు సమాచారంతో భూములను 22-ఏ జాబితాలో చేర్చిన అధికారులను గుర్తించి, వారిపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ శాఖ పరిధిలోని ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు రాజీనామా చేయాలి. అన్యాయంగా 22-ఏలో చేర్చబడిన భూ యజమానులకు న్యాయం చేసి, వారికి వారి హక్కులను పునరుద్ధరించాలి. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఇన్చార్జి శ కేవీఎల్.ఎన్. రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సాయి లాల్ , జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేందర్ గౌడ్ , శ్రీధర్ రెడ్డి, నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జెట్టి వెంకటేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చంద్రారెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రవీందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భూషయ్య , మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ యాదవ్, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ

### గ్రామ సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి

**మర్కుక్ ఆగస్టు 22 మీడియా టూ డే**



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం గ్రామ కార్యదర్శి వాని తో కలిసి పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి అన్నారు. వారి సంక్షేమానికి గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10 కోట్ల శ్రీరామ నామ లిఖిత మహా సంకల్పానికి శ్రీకారం

**భక్తి మార్గంలో ప్రజలను నడిపిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం**

**మంగోల్ గ్రామంలో రామకోటి పుస్తకాల పంపిణి**



**గజ్వేల్ ఆగష్టు 22మీడియా టూ డే**
శ్రావణమాసంలో లోకకల్యాణార్థం 10 కోట్ల శ్రీరామ నామ లిఖిత మహా సంకల్పానికి శ్రీరామకోటి భక్త సమాజం శ్రీకారం చుట్టిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. శనివారం నాడు కొండపాక మండలం మంగోల్ గ్రామంలో భద్రాచలం నుంచి వచ్చిన నూతన రామకోటి పుస్తకాలను ఆవిష్కరించి భక్తులకు అందజేశారు. రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రీరామ నామాన్ని స్మరిస్తూ లిఖిస్తూ ఈ మహా సంకల్పంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 10కోట్ల లిఖిత రామనామాలను పూర్తి చేయించి భద్రాచలం అందింస్తున్నామన్నారు. గత మూడు దశాబ్దాలుగా భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ శ్రీరామ నామాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని తెలిపారు. భద్రాచల రామయ్య కళ్యాణానికి రెండుసార్లు గోటి తలంబ్రాలు అందించిన ఘనత మంగోల్ గ్రామానికి దక్కిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లగిశెట్టి కనకయ్య, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా, అనిల్, వీరేశం పాల్గొన్నారు.

## పాఠశాలల యాజమాన్యాలు ఉపాధ్యాయులకు ప్రభుత్వం భద్రత కల్పించాలి

**బోధన్‌లో ప్రైవేట్ విద్యాసంస్థల బంద్, భారీ నిరసన ర్యాలీ**



**మీడియా టుడే: (ఆగస్టు 22): బోధన్ నిజామాబాద్ జిల్లా :**
నల్లగొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ రూపారెడ్డి దారుణ హత్యను నిరసిస్తూ ట్రస్మా, బిస్మా ఆధ్వర్యంలో బోధన్ డివిజన్‌లోని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. మహాలక్ష్మి కల్యాణ మండపం వద్ద రూపారెడ్డికి నివాళులర్పించిన అనంతరం అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్‌డీఓ కార్యాలయం వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. విద్యా రంగంలో పనిచేస్తున్న వారిపై దాడులను అరికట్టాలని, రూపారెడ్డి హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్‌డీఓ విజయకుమారికి వినతిపత్రం అందజేశారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కొడాలి కిషోర్ మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయుల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక పోలీస్ నోడల్ అధికారిని నియమించాలని, విద్యాసంస్థల వద్ద భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. రూపారెడ్డి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనపర్తిలో ఐటీ టవర్ ను గడువులోగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి శ్రీ రమేష్ రెడ్డి ఆగస్టు 22 వనపర్తి.**
నూతనంగా నిర్మిస్తున్న ఐ టి టవర్ నిర్మాణ పనులు నాణ్యతతో పాటు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం నాగవరం వద్ద రెండు ఎకరాల స్థలంలో రూపాయలు 22 కోట్లతో నిర్మిస్తున్న నూతన ఐటీ టవర్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ పర్యవేక్షించార కలెక్టర్ నిర్మాణంలో ఉన్న పనులను పర్యవేక్షించడమే కాకుండా పూర్తి భవనము ఏ విధంగా ఉంటుంది అంతస్తులలో ఉంటుంది దానికి ఎలివేషన్ ఎలా ఉంటుంది అనే అంశాలను ఇంజనీరింగ్ అధికారులను చిత్రపటం ద్వారా పరిశీలించారు నిర్మాణ పనులు నాణ్యత తో పాటు వేగవంతంగా పూర్తి చేసి ఏప్రిల్ 2027 నాటికి అప్పగించే విధంగా చూపాలని కాంట్రాక్టరు ను ఆదేశించారు. ఏప్రిల్ 2026 లో అగ్రిమెంట్ చేసుకున్న ప్రతాప్ రెడ్డి కొండా ఏజెన్సీ సంవత్సరం కాలవ్యవధి లో పూర్తి చేసి ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారు. గడువునాటికి పూర్తి చేసేందుకు ఏ సమయం వరకు ఎంతవరకు పని చేస్తారో ఒక గ్రాండ్ చాట్ తయారుచేసి ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇచ్చిన చార్ట్ ప్రకారం సమయానికి పనులు జరిగాయా లేదా అనేది పరిశీలిస్తామని తెలియజేశారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అంతేతప్ప అవి దొరకడం లేదని పనులు ఆపవద్దని ఆదేశించారు. జోనల్ మేనేజర్ జ్యోతి, డి.ఈ సుబ్బారావు, తహసిల్దార్ రమేష్ రెడ్డి వి ఆర్ కొండ కాంట్రాక్టర్ నుండి సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## వరస సంఘటన ల తో బెంబేలెత్తిస్తున్న

# ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యం

**సెయింట్ పాల్ స్కూల్ 50 మంది పిల్లల ను కాపాడి న లారీ డ్రైవర్**

**అతి వేగం బ్రేక్ పడక పోవడం డ్రైవర్ నిర్లక్ష్యం-భయానక వాతావరణాన్ని సృష్టించిన ప్రమాదం**

**ఊపిరి పీల్చుకున్న తల్లి తండ్రులు-అధికారులు చర్యలు తీసుకుంటారా-చేతులు దులుపుతారా**




**తొర్రూరు,ఆగస్టు 22 ( మీడియా టుడే )**
తొర్రూర్ మున్సిపల్ పరిధిలో వరుసగా రెండవ రోజు స్కూల్ పిల్లలు ప్రమాదం నుండి బయటపడ్డారు. ఉదయం 8:30 గంటల ప్రాంతంలో మదూర్ నుండి సెంట్ పాల్ స్కూలుకు50 మంది పిల్లలను తీసుకొస్తున్న క్రమంలో స్కూల్ దగ్గర డ్రైవర్ లారీని ఓవర్టేక్ చేసి స్కూల్ లోకి తీసుకెళ్లే లోపల భారీ ప్రమాదం జరిగినది. వరంగల్ నుంచి ఖమ్మం వెళ్తున్న లారీ నీ ఓవర్టేక్ చేసే టైంలో బస్ డ్రైవర్ పిల్లలు ఉన్నారనే విషయం మర్చిపోయి అతివేగంతో నడపడంతో బ్రేక్ పడకపోవడంతో లారీని దాటే సమయంలో లారీ డ్రైవర్ పూర్తి ఎడమ చేయి వైపు దిగిన భారీ ప్రమాదం జరగక తప్పలేదు. ప్రమాదం పొంచి ఉందనే సమయాన్ని పసిగట్టిన లారీ డ్రైవర్ పూర్తిగా రోడ్డును దింపడంతో భారీ ప్రమాదము జరగకుండా పిల్లల ను రక్షించిన వాడిగా లారీ డ్రైవర్ చాకచక్యానికి పిల్లల తల్లిదండ్రులు రుణపడి ఉంటారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం బస్సు డ్రైవర్ల నిర్లక్ష్య వైఖరితో అధికారులు పిల్లల రక్షణకు పాఠశాల యాజమాన్యం నుండి ఎలాంటి హామీ ఇస్తారు ఈ దుర్ఘటన పై ఆర్ టి ఏ అధికారులు గానీ విద్యాశాఖ అధికారులు కానీ పాఠశాలలపై ఏం చర్యలు తీసుకుంటారనేధి ఉత్కంఠతో చూడవలసిన సమయం. ప్రైవేట్ పాఠశాలలను కాపాడేందుకు అధికారులు సమయతమవుతారో, పిల్లలను ప్రైవేట్ పాఠశాలల నుండి తల్లిదండ్రులకు ఏ విధమైన రక్షణ ఇప్పిస్తారో మునుముందు అధికారులు తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. ఇంత గోర సంఘటన జరిగిన మండల విద్యాశాఖ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారూ అనేది విలేకరులకు తెలపకపోవడం పిల్లల తల్లిదండ్రులకు ఏం భరోసా ఇస్తారా అనేది అధికారుల ఒంటెద్దు పోకడకు నిదర్శనం. ఏదైనా సంఘటన జరిగితే కానీ చర్యలు తీసుకునే పరిస్థితిలో అధికారులు లేరనేది స్పష్టమైన సంకేతం గా విధితమైతుంది. అధికారులు నిర్లక్ష్య వైఖరి వీడి పాఠశాలలపై చర్యలు తీసుకొని పిల్లల తల్లిదండ్రులకు మేమున్నామని భరోసా కోసం ఎదురుచూస్తున్న తొర్రూర్ మున్సిపల్ ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు .

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**గూడూరులో ఘనంగా 2ఖ రన్ - వెయ్యి మందికి పైగా విద్యార్థుల ఉత్సాహభరిత గా పాల్గొనడం**




**మీడియా టుడే (మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 22)**
డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో 'మన ఊరు--మన బాధ్యత 2ఖ రన్ -- ఫర్ డ్రగ్స్ ఫ్రీ సొసైటీ' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాఠశాలలు, కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు, యువతీ యువకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ జెండా ఊపి 2ఖ రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ తమ జీవిత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆయన హెచ్చరించారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసైతే జీవితంలో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.

**డ్రగ్స్ అరికట్టేందుకు ఆధునిక సాంకేతికత**

డ్రగ్స్ వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా గంజాయి టెస్టింగ్ కిట్ పనితీరును విద్యార్థులకు వివరించి, అనుమానాస్పద పరిస్థితుల్లో పరీక్షల ద్వారా గుర్తించే విధానంపై అవగాహన కల్పించారు.డ్రగ్స్‌ను విక్రయించడం, సరఫరా చేయడం, రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో చిక్కుకోవడం వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు.

**మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చర్యలు**

మైనర్లకు సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా తదితర పొగాకు ఉత్పత్తులను విక్రయించే దుకాణదారులపై నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. కిరాణా, పాన్ షాపుల వద్ద మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయించరాదని తెలిపే హెచ్చరిక బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు, రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారికి రూ.5,000 వరకు నగదు బహుమతి అందజేస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్రగ్స్, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని యాంటీ-డ్రగ్ హెల్ప్‌లైన్ 87126 56999కు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

**డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

కార్యక్రమం ముగింపులో ఎస్పీ డా. శబరీష్ పి., ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువతతో కలిసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ మహబూబాబాద్ ఎస్పీ తిరుపతి,సీఐలు వినయ్ కుమార్,సత్యనారాయణ, ఎస్సై లు రమేష్ బాబు,క్రాంతి కుమార్,కర్ణాకర్,రాజ్ కుమార్, ఏఎస్సై బిచ్చ నాయక్,సాయిలు, కానిస్టేబుల్స్ సుజాత, సుప్రియ,సుమలత,కళ్యాణి, ప్రణీత్ గౌడ్, రాజేష్, రవి,కుమార్,వెంకట్,శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి విదేశీ పర్యటనకు వెళుతున్న ముఖ్యమంత్రికి

# కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అవమానకరం



రాష్ట్ర అభివృద్ధికి విదేశీ పర్యటనకు వెళుతున్న ముఖ్యమంత్రి కి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడం అవమానకరమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పెట్టుబడులు తీసుకురావడానికి ముఖ్యమంత్రికి విదేశాలకు వెళ్లే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు. సిద్ధిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెల్లో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంత్రి పర్యటించారు. గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు, సమస్యలపై ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని 173 గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తోందన్నారు. కానీ తెలంగాణ బిజెపి నాయకులు తెలంగాణ ప్రయోజనాల కోసం కేంద్రాన్ని అడగడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్రం నుండి రావాల్సిన నిధులు ప్రాజెక్టుల కోసం ఎందుకు గళ మెత్తడం లేదని ప్రశ్నించారు.ఎబిజెపి రాష్ట్ర నాయకత్వంలో ఐక్యత కోసం కేంద్ర నాయకత్వం ప్రయత్నిస్తోంది కానీ తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రాన్ని నిలదీయడంలో రాష్ట్ర ఇటు బిజెపి నాయకత్వంలో, రాష్ట్ర అభివృద్ధికి సహకరించడంలో అటు కేంద్ర బిజెపి నాయకత్వంలో ఐక్యత కనిపించడం లేదన్నారు. రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని, కానీ తెలంగాణకు రావలసిన మెట్రో రైలు, ఔటర్ రింగ్ రోడ్లు, ఇంటర్నల్ రేడియల్ రింగ్ రోడ్లు వంటి కీలక ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ఇతర ప్రాజెక్టులకు కేంద్రం మోకాలు అడ్డుతోందన్నారు. చిన్న రాష్ట్రమైన తెలంగాణ అగ్రభాగంలో ఉండే విధంగా అభివృద్ధి దిశలో తీసుకపోవాలనే తమ ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్యంలో ఫెడరల్ సిస్టం లో చాలా పొరపాటు అని విమర్శించారు. ఇక్కడున్న భారతీయ జనతా పార్టీ జీవసత్వాలు లేక, తెలంగాణ అభివృద్ధి పట్ల అడగలేక, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంతో కొట్లాడి నిధులు తేలేక పూర్తిగా కనుమరుగై, బిజెపి కార్యాలయానికి తాళాలు వేసుకునే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకులు మార్పు తెచ్చుకొని తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి కొట్లాడి నిధులు తెచ్చే ప్రయత్నంలో ముందు ఉండాలని కోరారు.

# కార్మిక నేత, విప్లవోద్యమ రథసారధి కామ్రేడ్ కామళ్ళ నవీన్ అమర్

**ఐఎఫ్ టి యు , సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సంతాపం**



**గరిడేపల్లి ఆగస్టు 22 మీడియా టుడే:**
కార్మిక వర్గ పోరాటాలకు, విప్లవోద్యమానికి తీరని లోటు ఏర్పడింది. భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐఎఫ్టియు) సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కామళ్ళ నవీన్ తీవ్ర అనారోగ్యంతో కన్నుమూశారు. గుండెపోటు అనారోగ్య లక్షణాలు తీవ్రమవ్వడంతో ఆయనను హుజూర్ నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చివరి శ్వాస విడిచారు.?పోరాటమే ఊపిరిగా సాగిన ప్రస్థానం అక్షరజ్ఞానం లేకపోయినా, విప్లవ పార్టీలోనే ప్రాథమిక విద్యను అభ్యసించి, దోపిడీ రహిత సమాజం కోసం చిన్న వయసులోనే విప్లవ రాజకీయాలను ఒంటపట్టించుకున్నారు. జిల్లాలోని లిఫ్ట్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, కేజీబీవీ నాన్-టీచింగ్ సిబ్బంది, మోడల్ స్కూల్ హాస్టల్ వర్కర్లు, పంచాయతీ కార్మికులు మరియు స్కావెంజర్ల సమస్యలపై నిరంతరం పోరాడారు.?పోలీస్ నిర్బంధాలను నిలవరించిన నిబద్ధతగరిడేపల్లి మండల కేంద్రంలో పోలీసు నిర్బంధాలు, తీవ్రమైన శారీరక చిత్రహింసలను ఎదుర్కొన్నప్పటికీ, పార్టీ రహస్యాలను బయటపెట్టని ఉక్కు సంకల్పాన్ని ప్రదర్శించారు. పెన్ పహాడ్, గరిడేపల్లి ప్రాంతాల్లోని గిరిజన గూడేలలో విప్లవోద్యమాన్ని విస్తరింపజేయడంలో, కోదాడ-హుజూర్ నగర్ ప్రాంతాలలో యువజన సంఘాలను సమాయత్తం చేసి 'పివైఎల్' జెండా కింద వేలాది మంది యువకులను ఐక్యం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడిగా, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో గరిడేపల్లి కేంద్రంగా సాగిన మలిదశ పోరాటాల్లో ఆయన ముందుపీఠిన నిలిచారు.?తీరని లోటు -- సంతాపం:గత రెండేళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఉద్యమానికి దూరమైనా, తన చివరి శ్వాస వరకు విప్లవ భావజాలానికే అంకితమయ్యారు. ఆయన అకాల మరణం పట్ల ఐఎఫ్ టి యు సూర్యాపేట జిల్లా కమిటీ, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. కామ్రేడ్ నవీన్ అమరత్వానికి విప్లవ జోహార్లు అర్పిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశాయి.

# విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాల బారిన పడకండి

## గోపాల్పేట్ ఎస్సై శశిధర్



వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 22

విద్యార్థులు ఇంటర్మీడియట్ దశలో లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదువుకోవాలని ఇంటర్ స్థాయిలో విద్యార్థులు మత్తు పదార్థాల డ్రగ్స్ బారిన పడొద్దని చెడు వ్యసనాలు తొందరగా మనిషిని ఆకర్షిస్తాయని అటువంటి ఆకర్షణకు విద్యార్థులు గురి కావద్దని కోరారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు బాల్యవివాహాలు చేసుకోరాదని మైనర్ విద్యార్థులు బైకులు నడపద్దని 18 సంవత్సరాలు దాటని విద్యార్థులు బైకులు నడిపి ఇతరులకు యాక్సిడెంట్ చేస్తే జైలు శిక్ష పడుతుందని అప్పుడు మీ తల్లిదండ్రులు బాధపడతారన్నారు మీ తల్లిదండ్రులు మీ పైన ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తున్నారు కనుక మీరు మీ తల్లిదండ్రులు ఆశలు నెరవేర్చడం కోసం బాగా చదువుకుని మంచి ఉద్యోగాలు సంపాదించాలని సూచించారు ప్రతిరోజు కళాశాలకు వచ్చి తరగతులు విని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని సోషల్ మీడియా వచ్చాక ఇన్స్టాగ్రామ్ సైబర్ క్రైమ్ బాగా ప్రచారం అవుతున్న అవుతున్నాయి అబ్బాయిలు అమ్మాయిలు సెల్ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు డ్రగ్స్ మత్తు పదార్థాలు బాల్యవివాహాలు ర్యాగింగ్ చట్టం డ్రంక్ అండ్ డ్రైవ్ మైనర్లు బైకులు నడిపితే పడే శిక్షలు గురించి విద్యార్థులకు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గోపాల్పేటలో అవగాహన కల్పించారు తప్పులు చేసి పోలీస్ స్టేషన్లో కేసులు అయితే విద్యార్థులు మీ భవిష్యత్తుకు చాలా నష్టం జరుగుతుందని ఉద్యోగం రాకుండా పోతుందని వివరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుప్రజాత , సైబర్ క్రైమ్ ఎస్ఐ అంజాద్ ఖాన్ భరోసా సెంటర్ కన్వీనర్ మమత షీ టీం సభ్యులు భవిత, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీసుల శారీరక దృఢత్వానికి వీక్లీ పరేడ్

**నిర్మల్ ఆగస్టు 22 మీడియా టుడే జిల్లా ప్రతినిది**

నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ సబ్‌డివిజన్లు, సర్కిళ్ల పరిధిలో పోలీస్ సిబ్బందికి శనివారం ఉదయం వీక్లీ పరేడ్ నిర్వహించారు. నిర్ణీత సమయానికి సిబ్బంది బేస్‌లైన్ ఫాలిన్‌లో పాల్గొని అనంతరం పరేడ్, డ్రిల్ నిర్వహించారు. పోలీస్ విధుల్లో క్రమశిక్షణతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు.నిర్మల్ సబ్‌డివిజన్ పరిధిలో నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్, నిర్మల్ రూరల్, సోన్ సర్కిల్ పరిధిలోని సిబ్బందికి నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పరేడ్ నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాస్ పరేడ్ నిర్వహించగా సీఐలు కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి భైంసా టౌన్ పోలీస్ స్టేషన్‌లో వీక్లీ పరేడ్ నిర్వహించారు. భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ పరేడ్‌ను నిర్వహించి సిబ్బంది ప్రదర్శించిన డ్రిల్‌ను పరిశీలించారు. సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఖానాపూర్ సర్కిల్ పరిధిలోని సిబ్బందికి ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో పరేడ్ నిర్వహించగా సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా భైంసాఏఎస్పీ సాయి కిరణ్ మాట్లాడుతూ.. వీక్లీ పరేడ్ ద్వారా పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సమన్వయం పెంపొందుతాయని తెలిపారు. విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు శారీరక, మానసిక ఆరోగ్యం అవసరమన్నారు. విధుల మధ్య సమయం దొరికినప్పుడల్లా వ్యాయామం చేస్తూ ఫిట్నెస్‌ను కాపాడుకోవాలని సూచించారు.పోలీసులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని చెడు వ్యసనాలు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, ఆరోగ్య, విధులకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, క్రమం



తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో సమయం గడపడం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు.

# అధిక విషపూరిత, నిషేధిత పురుగు మందులను వాడకూడదు

## పురుగులు కనిపించగానే మందులు పిచికారీ చేయొద్దు




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 22(మీడియా టుడే న్యూస్ )

అధిక విషపూరితమైన, నిషేధిత పురుగు మందులను వినియోగించకుండా పర్యావరణహిత పద్ధతులను అవలంబించాలని రైతులకు సూచించారు. ఎర్ర చెరువు తండా, గోవిందపూర్ గ్రామాల్లో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ – ఇండియా ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పి.యు. మేనేజర్ శ్రీధర్ తీటీ మాట్లాడుతూ.. పంటలో పురుగులు కనిపించిన వెంటనే పురుగు మందులను పిచికారీ చేయకుండా ముందుగా పంటను పరిశీలించాలని సూచించారు. పురుగుల ఉధృతి పంటకు ఆర్థికంగా నష్టం కలిగించే స్థాయిని దాటినప్పుడు మాత్రమే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా సేంద్రియ పద్ధతిలో కషాయాను తయారు చేసుకుని పంటలకు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.అనివార్య పరిస్థితుల్లో పురుగు మందులు వినియోగించాల్సి వస్తే తక్కువ విషపూరితమైన మందులకే ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. రైతులకు వావిలాకు కషాయం తయారీ విధానాన్ని వివరించి, స్వయంగా తయారు చేసి అందజేశారు. పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన వ్యవసాయ పద్ధతులను పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ స్టాఫ్ రాజేష్, భాస్కర్, వసంత, తరుణ్‌తో పాటు గ్రామ మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్న జగన్మోహన్ పుట్టినరోజు వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 22:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పున్న జగన్మోహన్ జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటె రమేష్, మొహమ్మద్ నాసర్,వనం చంద్రశేఖర్,సాల్వేర్ అశోక్,జెల్లా వెంకటేశం, బొడ్డు సాలయ్య,బొడ్డు శంకరయ్య,పెద్దగోని వెంకటేష్,కేశవదాసు వెంకటేశం,మేడి రాములు, కొమ్ము రామస్వామి, మోటె మహేష్,బండ లింగస్వామి,నకిరేకంటి సుదర్శన్,రుద్రాల విక్కీ, మొహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ జానీ, కునూరు కృష్ణ,, రామచంద్రారెడ్డి,మద్దపురి ఐలయ్య,గోగు హరి ప్రసాద్,మేడి స్వామి,కన్న గంటల రాహుల్, చెరుకూరి నవీన్,పున్న అమరేందర్,అప్పం గోయల్,గుండు శాంతి కుమార్,పున్న వెంకటేశం, రాపర్తి వెంకటరామిరెడ్డి, మొహమ్మద్ అజార్ కక్కిరేణి రవీందర్,చింతల కృష్ణ,కేశవదాసు ఉదయ్, భైరబోయిన శోభ తదితరులు పాల్గొన్నారు.



# ఒంగోలు గిత్తకు శస్త్ర చికిత్స, పొట్టలో ప్లాస్టిక్ కవర్ల తొలగింపు



**కోదాడ, ఆగస్టు 22 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణ వాస్తవ్యులు వేనేపల్లి కరణాకర్ ప్రేమతో పెంచుకుంటున్న ఒంగోలు గిత్త ప్రాణాపాయ స్థితిలో ఉండగా స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో అత్యవసర శస్త్ర చికిత్స , ప్రాణాంతకమైన ప్లాస్టిక్ కవర్లు, తాళ్లు తొలగింపుతో గిత్తకు తప్పిన ప్రాణాపాయం. వివరాల్లోకి వెళ్తే వాడి పడేసిన ప్రాణాంతక ప్లాస్టిక్ కవర్ల బారిన పడుతూ మృత్యుముంగిళ్లకి వెళ్తున్న నోరులేని ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు,కోళ్లు, కుక్కలు మొదలగు మూగజీవుల పరంపర కొనసాగింపులో నేడు కోదాడ పట్టణ రైతు పెంపుడు ఒంగోలు గిత్త వంతు వచ్చింది. గత మూడు రోజులుగా పొట్ట ఉబ్బి వణుకుతూ కడుపులో నొప్పితో బాధపడుతున్న ఎనిమిది నెలల ఒంగోలు జాతి గిత్త కి వైద్యంతో నయం కాకపోవడంతో శనివారం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలలో అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అత్యవసర శస్త్ర చికిత్స ద్వారా పొట్ట తెరిచి అరల పొట్టలో చిక్కుకొని గిత్త ప్రాణాపాయ స్థితికి కారణమైన ఉండచుట్టుకిపోయిన ప్లాస్టిక్ కవర్లు, పలుపు తాళ్లు తొలగించి గిత్తను ప్రాణాపాయం నుండి కాపాడారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ దూడలు చిన్నవే కదా ప్లాస్టిక్ కవర్లు ఎందుకు తింటాయిలే అని అశ్రద్ధగా ఉండరాదని, బైట తిరిగే పశువులు మేత మేయక పొట్ట ఉబ్బి ఇబ్బంది పడే పక్షంలో అశ్రద్ధ చేయకుండా సకాలంలో వైద్య సహాయం పొంది తమ విలువైన పశువులను కాపాడుకోవాలని సూచించారు.శస్త్ర చికిత్సలో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, బానోతు సాయికుమార్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అంతరిక్ష సదస్సుకు ఎంపికైన కోదాడ తేజ విద్యార్థి

**కోదాడ, ఆగస్టు 22 (మీడియా టుడే)–:**

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం ( ఇస్రో) మరియు జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ( చీజఖ=ు) సంయుక్తంగా “ అంతరిక్షయానం “ మీద అవగాహన పెంచడం కోసం దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా ఆగస్టు 17 న “ విక్రం సారాభాయ్ అంతరిక్ష క్విజ్ “ పేరు మీద పోటీ నిర్వహించడం జరిగింది. దేశ వ్యాప్తంగా వేల మంది పాల్గొన్న ఈ పోటీలో అత్యుత్తమంగా నిలిచిన (30) మంది విద్యార్థులను ఎంపిక చేసి ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా అహ్మదాబాద్ లో జరిగే అంతరిక్ష సదస్సుకు ఆహ్వానించడం జరిగింది. సూర్యాపేట జిల్లా కోదాడ తేజ విద్యాలయలో 10వ తరగతి చదువుతున్న కత్తి అక్షయ్ రెడ్డి ఈ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ (30) మందిలో ఒక్కడిగా నిలిచి అంతరిక్ష సదస్సుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాసోమిరెడ్డి తెలియజేశారు. ఈ సదస్సుకు ఎంపికైన విద్యార్థి



అక్షయ్ తో పాటు కిషోర్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు ఈ సదస్సుకు హాజరవుతున్నారని వీరికి ఉచితంగా రవాణా, వసతి భోజన సౌకర్యాలు ఇస్రో వారు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కత్తి అక్షయ్ రెడ్డిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు పుర ప్రముఖులు అభినందించారు.

# నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

## నంబర్ ప్లేట్లు లేని 50 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



**సూర్యాపేట, ఆగస్టు 22 (మీడియా టుడే)**

వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకుని నిబంధనలను పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి సూచించారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 50 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు, పౌరులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోతే ప్రమాదాలు జరిగినప్పుడు లేదా నేరాలకు వాహనాలు ఉపయోగించిన సందర్భాల్లో వాటిని గుర్తించడం కష్టతరమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రజల భద్రత కోసమేనని, ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, ఇతర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం కొనసాగిస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు.

# వెంకట్రాంపురం గ్రామంలో దోమల మందు పిచికారి



**అనంతగిరి, ఆగస్టు 22 (మీడియా టుడే)–:**

అనంతగిరి మండల పరిధిలో వెంకట్రాంపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ బొల్లకొండ జయరాజు పలు వార్డులలో దోమల మందు పిచికారి చేయించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్తగా దోమల మందును పిచికారి చేయించడం జరిగింది.అదేవిధంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని గ్రామంలో ఏ సమస్య వచ్చినా సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లా కోటయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు నెంబర్లు కొనుగోల ఉపేందర్, కాలేజీ రవిచంద్ర చారి, రామాచారి, రాజేష్,దేవయ్య, కొండపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి గ్రామంలో సర్ విభాగానికి సంబంధించిన నోటీసుల పంపిణీ ప్రక్రియను మొబైల్ యాప్ లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22):**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్ విభాగానికి సంబంధించిన నోటీసులు పంపిణీ ప్రక్రియను మరియు మొబైల్ యాప్ లో వివరాలను నమోదు చేసే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు బిఎల్వోలు మరియు బిఎల్ఓ సూపర్వైజర్ తో మాట్లాడి వారు చేస్తున్న పనిని సమక్షించారు. నోటీసులను వీలైనంత త్వరగా పంపిణీ చేయాలని మరిన్ని వివరాల అన్నింటిని మొబైల్ యాప్ లో సక్రమంగా నమోదు చేయాలని, కలెక్టర్ తగిన సూచనలు చేశారు. ఈ మొత్తం ప్రక్రియను ఈ సాయంత్రం లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ,స్తానిక తహసిల్దార్, ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారతీయజనతాపార్టీకిసాన్ మోర్చాజిల్లా కార్యదర్శిగామీగడగోపినియామకం



**నేలకొండపల్లి ఆగస్టు 22 మీడియా టుడే ప్రతినిధి**

ఖమ్మంజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడునరుకుల వెంకటేశ్వరరావుజిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారుఈ కార్యవర్గంలో పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వల గూడెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మీగడ గోపి ని జిల్లా కార్యదర్శిగానియమించడం జరిగింది.మీగడ గోపి గతంలో భారతీయజనతాపార్టీనేల కొండపల్లి మండల కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు2019లో ఎంపీటీసీగాపోటీ చేశారు.ఈ సందర్భంగాగోపిమాట్లాడుతూ నా మీదనమ్మకం ఉంచి. ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శిగానియ మించినందురాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావుకి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వాపురం లక్ష్మి నరసయ్య కి ఖమ్మంజిల్లా అధ్యక్షుడునెల్లూరు కోటేశ్వరావుకి. కిసాన్మోర్చాజిల్లా అధ్యక్షుడునరుకులవెంకటేశ్వరరావుకి పాలేరుఇంచార్జ్. నున్నారవికుమార్ కి సీనియర్ నాయకులు మందడపుసుబ్బారావు. కోటిహనుమంతరావుకిఅదేవిధంగాజిల్లానాయకత్వానికిమండలనాయకత్వానికిహృదయ ంపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తానని ఆయన తెలియజేశారు.

# మహనీయులు కలలు కన్న రాజ్య స్థాపన దిశగా విద్యార్థులంతా పయనించాలి

**అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయండి**

**ఎం ఎస్ ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి బుక్కాపురం మహేశ్ మాదిగ.**




**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 22):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ సాధించిన నేపథ్యంలో, మాదిగ విద్యార్థులు వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో ముందువరుసలో ఉండాలని ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ అన్నారు. భారతదేశంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక, లింగ సమానత్వం సాధించేందుకు విద్యార్థి లోకం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయులు కలలు కన్న సమానత్వ రాజ్య స్థాపన కోసం ప్రతి విద్యార్థి నడుం బిగించి ముందుకు సాగాలని కోరారు. అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేయడంలో భాగంగా ప్రతి కళాశాల, ప్రతి గ్రామం, ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా, యూనివర్సిటీ స్థాయిలో ఎంఎస్ఎఫ్ కమిటీల నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు. ఈ క్రమంలో శనివారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట ప్రభుత్వ జూనియర్ , మహిళ కళాశాలలో ఎంఎస్ఎఫ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యలు, హక్కులు, సామాజిక న్యాయం కోసం కమిటీలు చురుకుగా పనిచేయాలని బుక్కపురం మహేష్ కోరారు. అనంతరం కళాశాల కమిటీ ఎన్నుకున్నారు. విద్యార్థుల హక్కుల సాధనతో పాటు సామాజిక న్యాయం, సమానత్వం కోసం జరిగే ఈ ఉద్యమంలో ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని, అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుద్దటి ఆంజనేయులు , ఆలేటి అజయ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ జాబ్ ఉచిత కోచింగ్ కోసం నేడు కోదాడలో ప్రవేశ పరీక్ష

**కోదాడ, ఆగస్టు 22 (మీడియా టుడే)–:** రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న ఆర్థికంగా వెనుకబడిన అభ్యర్థులకు నాగర్ కర్నూల్ జిల్లా వట్టెం వద్ద ఉన్న పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ లో ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ కోసం ఆదివారం కోదాడలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో కోదాడ నియోజకవర్గ పరిధిలో పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పించేందుకు కోదాడకు చెందిన కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో నేడు కోదాడలోని సీసీ రెడ్డి విద్యాలయలో పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వారు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించి సీటు పొందిన వారికి ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ పరీక్ష పూర్తయ్యేవరకు ఉచితంగా రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తారు. ఈ ఉచిత కోచింగ్ కు పరవస్తు అకాడమీ లో మొత్తం 300 రెసిడెన్సియల్ సీట్లు, 300 ఆన్లైన్ సీట్లు అందుబాటులో ఉంటాయి. మెరిట్ ఆధారంగా సెట్లు కేటాయిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఈ ప్రవేశ పరీక్ష ప్రారంభమవుతుందని, అభ్యర్థులు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలనే లక్ష్యంతో సమాజానికి ఉపయోగపడే పోలీస్ ఉద్యోగాల నియామకానికి ఉచిత కోచింగ్ ఇప్పించేందుకు ముందుకు వచ్చినట్లు కత్రం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కత్రం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ అభివృద్ధి పనులపై**

**వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**




**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -22** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (వీ టీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

# నీటికుంటలనిర్మాణంతోనే భూగర్భజలాలఅభివృద్ధి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**





**నేలకొండపల్లిఆగస్టు-22 మీడియా టుడే ప్రతినిధి** రైతుల పొలాల్లో నిర్మిస్తున్ననీటి కుంటలు(ఫారం పాండ్లు) భూగర్భ జలాలఅభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ అన్నారు. శనివారంకూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటనుకలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంకరహదారిలోనడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు,ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భజలమట్టంపెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం,పనుల పురోగతి,రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.<sup></sup>క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి,రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమం చితహసీల్దార్ .సైదులు,గ్రామపంచాయతీ సర్పంచ్. కొండకృష్ణవేణి,గ్రామపంచాయతీకార్యదర్శి,వ్యవసాయశాఖ అధికారులు,రైతులు,తదితరులుపాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ కు వినతి పత్రం అందచేత



**మిర్యాలగూడ, ఆగస్టు 22 (మీడియా టుడే):** మిర్యాలగూడ పట్టణ భారతీయ జనతా పార్టీ వన్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ కి పలు ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువల అభివృద్ధి పనులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేపట్టాలని కోరారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా దోమల సమస్య తీవ్రంగా పెరిగింది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. వార్డుల్లో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని, వాటిని పట్టించి సంరక్షణ కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని కోరారు. సరిపడా వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజల భద్రత దృష్ట్యా పోలీసు శాఖ ద్వారా రాత్రి వేళల్లో నైట్ పెట్రోలింగ్ ను మరింత విస్తృతంగా నిర్వహించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వన్ టౌన్ అధ్యక్షులు బంటు గిరి, ఉపాధ్యక్షులు మూల రాజిరెడ్డి, కొంగరి వెంకటరమణ, చిలుకూరు వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెలుగు ఇందిరా నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వెలుగు నాగరాజు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బంటు యాదగిరి, ఓబీసీ వన్ టౌన్ అధ్యక్షులు మండల సోములు, సీనియర్ నాయకులు చిలుకూరి రమాదేవి శ్యామ్, పోరెడ్డి, కంచుకొమ్ముల వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై సాధన కమిటీ పరిశీలన



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) ఆగష్టు 22 న్యూస్**
బాలాపూర్ మండల ప్రభుత్వ పాఠశాలల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు,న్యూ బడంగ్‌పేట్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఎదురవుతున్న పలు సమస్యలను కమిటీ సభ్యులు పరిశీలించారు. ముఖ్యంగా పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాచ్‌మన్ నియామకం, విద్యార్థులకు క్రమం తప్పకుండా క్రీడలు నిర్వహించడం, జ్యూరా బోర్డు ఏర్పాటు, నూతన విలేజ్ విద్యా కమిటీ ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన, మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు జె. ఇందిరా, అమృత నాయుడు, ఎం. నరేందర్, కొల్లూరు భీమేష్, కె. నరేందర్, సూర్ణగంటి రంజిత్ కుమార్, జె. కవిత, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ గ్రామంలో రోడ్డు గుంత పూడ్చివేత

**కోదాడ, ఆగస్టు 22 (మీడియా టుడే)–:**



కోదాడ మండల పరిధిలో గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులో, పాత గుడిబండకు వెళ్లే రహదారిపై గుంత ఏర్పడటంతో, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మట్టి పోసి సదులు చేయించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలకు మరింత చేరువగా జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలి

**గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలి**

**దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలి**

**వార్షిక తనిఖీల్లో భాగంగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 22**
ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా జవాబుదారీతనంతో పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు. శనివారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా గంబిరావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి,కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, నేరాల నియంత్రణలో సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించేందుకు సీసీటీఎన్ఎస్ లో అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పద్ధతులను సిబ్బంది అందిపుచ్చుకోవాలని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిరంతరం సైబర్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు దొంగతనాల నివారణ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని దొంగతనం కేసుల ఛేదనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో అవసరమైతే ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులను ఛేధించడంతో పాటు రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని,డయల్--112కు ఫోన్ రాగానే పెట్రోలింగ్, బ్లూ కోల్ట్ సిబ్బంది సంఘటనా స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో అనుమానితులు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తు, ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్ , సిబ్బంది ఉన్నారు.

# కుళాయి నీళ్ల కోసం కొత్త బోర్లు ఏర్పాటు హాలియా మున్సిపాలిటీ చైర్మన్

**హాలియా టోన్ నల్గొండ జిల్లా నల్లగొండ బ్యూరో**



హాలియాలోనీ మున్సిపాలిటీలోని 10,11,12 వార్డులకు సంబంధించిన కులాయి నీరును సరఫరా చేసే బోర్లు ఈసారి తక్కువ వర్షపాతం ఉండటం వలన అట్టి బోర్లు ఎండిపోవడం జరిగింది. ఈ విషయాన్ని మున్సిపల్ చైర్మన్ గారి దృష్టికి వార్డు కౌన్సిలర్లు తీసుకురావడం వలన వెంటనే సంబంధిత మున్సిపల్ సిబ్బందితో అనుముల వాగులో కొత్త బోరు వేయించి మంచినీటి సరఫరాను యధావిధిగా చేయించడం జరిగింది. అనంతరం ప్రైవేటు బోర్ల నుండి కూడా మంచినీటి సరఫరా చేయుటకు అనుముల గ్రామంలో ఉన్న ప్రైవేటు బోర్లను పర్యవేక్షించడం జరిగింది. చైర్మన్ గారి వెంట ,12 వ వార్డు కౌన్సిలర్ సలహాదారు ఎడవల్లి రంజిత్ గారు, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం.

## రాష్ట్రపతిచే ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న జోగుల రామలింగయ్య కు శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మాపురం గ్రామస్తులు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 22 రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన మాజీ తొలి సర్పంచ్ కీ.శే.జోగుల రామలింగయ్య వారి కనిష్ట పుత్రుడు జోగుల నరసయ్య అడిషనల్ డిప్యూటీ కమిషనర్ సికింద్రాబాద్ కి ఉత్తమ పోలీసు అవార్డు రాష్ట్రపతి చేత తీసుకున్న సందర్భంగా గ్రామంలోని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలియజేయనైనది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిన్నతనం నుంచి కష్టపడి మారుమూల ప్రాంతమైన మా గ్రామం లక్ష్మాపురం నుండి ఉన్నత స్థాయి అధికారిగా సేవలందిస్తూ రాష్ట్రపతి అవార్డు తీసుకుకోవడం మా గ్రామానికి గర్వకారణం అని అన్నారు.ఆయన కేవలం పోలీసు అధికారిగా కాకుండా గ్రామ అభివృద్ధిలో అనేకసార్లు తన సేవలను అందించారని భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్, శంబాల వెంకటేష్,నీల ఐలయ్య మారోజు అనంత చారి, బత్తిని వెంకటేష్,వేముల పాపయ్య,బత్తుల రమేష్,అరూరి నరేష్, వంగాల మల్లికార్జున్ లు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఈరవత్రి రాజశేఖర్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా ఆగస్టు 22 :**
ఆర్మూర్ పట్టణంలో శనివారం రైతులు చేపట్టిన ఆందోళనకు ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ మద్దతు తెలిపారు. యూరియా యాప్ వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆర్మూర్ ప్రాంత రైతాంగం చైతన్యవంతులని ఆయన చెప్పుకొచ్చారు. యూరియా లేకపోతే పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. అన్నదాతలకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి మూడు యూరియా సంచులు ఇవ్వాలని ప్రభుత్వాలను, నాయకులను కోరారు. అన్నదాతల పట్ల నిర్లక్ష్యం సరికాదన్నారు. యూరియా విషయంలో ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఇకనైనా రైతన్నల ఆవేదనను ప్రభుత్వాలు అర్థం చేసుకొని సరిపడా యూరియా అందించాలన్నారు. రైతులు పండించే పంటలను కాపాడాలన్నారు. రైతులకు వంద శాతం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు తాము ఎప్పుడు మద్దతుగా ఉంటామని ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, రామ్ చందర్, నూకల శేఖర్, వినోద్, దినేష్, శ్రావణ్, కర్తన్ నవీన్, తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో మంత్రి జూపల్లి.



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22):**
నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో గత మూడు రోజులుగా విస్తృత పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమంపై సమీక్షలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.అధికారుల్లో జవాబుదారీతనం కొరవడితే సహించేది లేదనిరెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యంపై అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సంవత్సర పరిష్కారానికి అధికారులు చేపట్టాలని ఆదేశించారు.

## దిల్ షుక్ నగర్ నుండి మత్స్యగిరి గుట్ట వరకు బస్సును ప్రారంభించిన దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 22**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంనకు భక్తుల దర్శనార్థం దిల్ షుక్ నగర్ నుండి మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వరకు నూతన నూతన బస్సు సౌకర్యాన్ని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ ప్రారంభించారు. మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థనం ప్రయాణికులకు హైదరాబాద్ నుండి మత్స్యగిరి గుట్ట వరకు వెళ్లడానికి నాయకులు కాలనీవాసులు హైదరాబాద్ డిపో మేనేజర్ కి దరఖాస్తు చేసుకొనగా డిపో మేనేజర్ నూతన బస్ సర్వీసులు శనివారం రోజు దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, ధర్మకర్తలు పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం కొబ్బరికాయ కొట్టి బస్సు సర్వీసును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు,ఆలయ అర్చకులు, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు పనులు వేగవంతం చేయాలి

### ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన -చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22):**
నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ శనివారం ఆకస్మిక పర్యటన,ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలో గల చౌటపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలోని చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను, ఎస్ఐఆర్ ప్రక్రియ ను క్షేత్రస్థాయిలోపరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పునర్వినియోగ ప్లాస్టిక్ ఆవశ్యకతను గుర్తించి, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి రీసైక్లింగ్ చేసే విధంగా యూనిట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. షెడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసిన వెంటనే రీసైక్లింగ్ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు .గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, రీసైక్లింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు, గ్రామ పారిశు ద్ధ్యానికి ఈ యూనిట్ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చౌటపల్లి గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాల లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. 2002 నాటి ఓటరు జాబితాను ప్రస్తుత ఓటరు జాబితాతో అనుసంధానం చేసే క్రమంలో గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్న ప్రక్రియను,నోటీసుల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నోటీసు సంబంధిత ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, తమ అర్హతను నిరూపించుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించడానికి ఓటర్లకు తగిన అవకాశం కల్పించాలని ఆదేశించారు.ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత నిర్ధారణ అనంతరం వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ఎస్ఐఆర్‌లో భాగంగా బీఎల్‌వోలు నోటీసులు జారీ చేసినప్పుడు సంబంధిత ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన అధికారిక ధ్రువపత్రాల్లో తమకు వర్తించే ఆధారాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అనర్హమైన లేదా అనుమానాస్పద నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత ఓటర్లకు తమ వివరణ, ఆధారాలను సమర్పించుకునే అవకాశం కల్పించాలని సూచించారు.మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించి జనరేట్ చేసిన దరఖాస్తులు, నోటీసులు సంబంధిత వ్యక్తులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఓటర్లు ఆధారాలు సమర్పించిన అనంతరం వాటి పరిశీలన, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి వివరించాలని కలెక్టర్ తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో యాదగిరి, ఎంఆర్వో సైదులు, సీఎల్పీఓ వెంకట్ ప్రసాద్, ఎంపిడిఓ అరుంధర్ రావు, ఎంపిఓ నిరంజన్, పీఆర్ఏఈ రమేష్, హౌసింగ్ ఏఈ తరుణ్, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 2002 ఓటరు జాబితా కి 2026 లో రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాలో పేరు అక్షర దోషం వల్ల అనామలిస్ జాబితాలో ఉన్న వారి పేర్లు జాబితా నుండి తొలగిపోకుండా జాగ్రత్త తీసుకోండి

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 22**
ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉండినో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారికి హియరింగ్ నిర్వహించండి అనామిలిస్ కామ నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోండి – ఏ ఈ ఆర్ ఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఎలక్టరోల్ జాబితాలో నమోదు చేసే విధంగా బిఎల్ఓ లను శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ పై ఏ ఈ ఆర్ ఓ లు, సూపర్వైజర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ 2002 ఓటరు జాబితాలో ఉన్న పేరుకు ప్రస్తుతం తయారుచేసిన ముసాయిదా జాబితాలో ఉన్న పేరులో అక్షర దోషమున్న లేదా వారి సర్ నేమ్ లో తేడా ఉన్న వయసులో తేడాలు ఉన్న అలాంటి చిన్న చిన్న దోషాలు ఉన్న వారిని అనామిలీస్ జాబితాలో పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాంటి వారికి నోటీసులిచ్చి వారి వద్ద నుండి తగిన ఆధారాలు తీసుకొని వెంటనే అప్లోడ్ చేసేసి జాబితాలో వారి పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకు అను బి ఎల్ వో లకు పూర్తి శిక్షణ ఇవ్వాలని ఏఈఆర్ఓ లను ఆదేశించారు. నో మ్యాపింగ్ జాబితాలో పేర్లు ఉన్నవారికి సైతం నోటీసులు జారీ చేసి వెంటనే తగిన ఆధారాలు తీసుకోవాలని అనంతరం ఒకరోజు హియరింగ్ కు పిలిచి వారు భారత దేశ పౌరులమని నిరూపించుకునే విధంగా అవకాశం కల్పించి తగిన ఆధారాలతో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు అన్ మ్యాపింగ్ లో పేర్లు ఉన్నవారు ఏ ఈ ఆర్ ఓ ల ద్వారా నిర్వహించే హియరింగ్ కు హాజరై వారు భారతీయులమని రుజువు చేసుకునే విధంగా తగిన గుర్తింపు కార్డులను ఆధారంగా చూపించాల్సి ఉంటుందని లేనిపక్షంలో వారి పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుంది అన్నారు. భారతీయ పౌరుడిగా రుజువు చేసుకునేందుకు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు తోపాటు ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుంది. హియరింగ్ ఎప్పుడు నిర్వహిస్తారు, ఎక్కడ నిర్వహిస్తారు అనేది నోటీసులో పేర్కొనడం జరుగుతుంది. ప్రస్తుత ముసాయిదా ఓటరు జాబితాలో అనామలీస్ జాబితాలో 74462 మంది ఓటర్ల పేర్లు ఉన్నాయని, అదేవిధంగా బిఎల్ఓ ల ద్వారా మ్యాపింగ్ కాని వారు 12027 మంది ఓటర్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపారు. మొత్తం 86489 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారు తేదీ 1-7-1984 కంటే ముందు జన్మించిన వారు ఉంటే తన గుర్తింపు కార్డు సమర్పిస్తే సరిపోతుంది. 1984 నుండి 2007 మధ్యలో జన్మించిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి లేదా తండ్రి గుర్తింపు కార్డు ఆధారంగా చూపించాల్సి ఉంటుంది. 2007 తర్వాత పుట్టిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి మరియు తండ్రి ఇద్దరి గుర్తింపు కార్డులు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేసారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ, అనామలీస్ ఎలెక్టర్లకు నోటీసులు దాడి చేసి వెంటనే వారి నుండి తగిన ఆధారం తీసుకొని అప్లోడ్ చేసే విధంగా బిఎల్ఓ లకు సోమ, మంగళవారాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ టి వినోద్ కుమార్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, సూపర్వైజర్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి వనపర్తి ద్వారా జారీ ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు ఉండినో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారికి హియరింగ్ నిర్వహించండి అనామిలిస్ కామ నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న ఓర్లకు నోటీసులు సిద్ధం చేసి పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోండి – ఏ ఈ ఆర్ ఓ లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఎలక్టరోల్ జాబితాలో నమోదు చేసే విధంగా బిఎల్ఓ లను శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు . శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ పై ఏ ఈ ఆర్ ఓ లు, సూపర్వైజర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ 2002 ఓటరు జాబితాలో ఉన్న పేరుకు ప్రస్తుతం తయారుచేసిన ముసాయిదా జాబితాలో ఉన్న పేరులో అక్షర దోషమున్న లేదా వారి సర్ నేమ్ లో తేడా ఉన్న వయసులో తేడాలు ఉన్న అలాంటి చిన్న చిన్న దోషాలు ఉన్న వారిని అనామిలీస్ జాబితాలో పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అలాంటి వారికి నోటీసులిచ్చి వారి వద్ద నుండి తగిన ఆధారాలు తీసుకొని వెంటనే అప్లోడ్ చేసేసి జాబితాలో వారి పేరు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకు అను బి ఎల్ వో లకు పూర్తి శిక్షణ ఇవ్వాలని ఏఈఆర్ఓ లను ఆదేశించారు. నో మ్యాపింగ్ జాబితాలో పేర్లు ఉన్నవారికి సైతం నోటీసులు జారీ చేసి వెంటనే తగిన ఆధారాలు తీసుకోవాలని అనంతరం ఒకరోజు హియరింగ్ కు పిలిచి వారు భారత దేశ పౌరులమని నిరూపించుకునే విధంగా అవకాశం కల్పించి తగిన ఆధారాలతో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు అన్ మ్యాపింగ్ లో పేర్లు ఉన్నవారు ఏ ఈ ఆర్ ఓ ల



ద్వారా నిర్వహించే హియరింగ్ కు హాజరై వారు భారతీయులమని రుజువు చేసుకునే విధంగా తగిన గుర్తింపు కార్డులను ఆధారంగా చూపించాల్సి ఉంటుందని లేనిపక్షంలో వారి పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుంది అన్నారు. భారతీయ పౌరుడిగా రుజువు చేసుకునేందుకు 11 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు తోపాటు ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుంది. హియరింగ్ ఎప్పుడు నిర్వహిస్తారు, ఎక్కడ నిర్వహిస్తారు అనేది నోటీసులో పేర్కొనడం జరుగుతుంది. ప్రస్తుత ముసాయిదా ఓటరు జాబితాలో అనామలీస్ జాబితాలో 74462 మంది ఓటర్ల పేర్లు ఉన్నాయని, అదేవిధంగా బిఎల్ఓ ల ద్వారా మ్యాపింగ్ కాని వారు 12027 మంది ఓటర్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపారు. మొత్తం 86489 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుంది. నో మ్యాపింగ్ జాబితాలో ఉన్న వారు తేదీ 1-7-1984 కంటే ముందు జన్మించిన వారు ఉంటే తన గుర్తింపు కార్డు సమర్పిస్తే సరిపోతుంది. 1984 నుండి 2007 మధ్యలో జన్మించిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి లేదా తండ్రి గుర్తింపు కార్డు ఆధారంగా చూపించాల్సి ఉంటుంది. 2007 తర్వాత పుట్టిన వారు తన గుర్తింపు కార్డుతో పాటు తన తల్లి మరియు తండ్రి ఇద్దరి గుర్తింపు కార్డులు సమర్పించాల్సి ఉంటుందని తెలియజేసారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ, అనామలీస్ ఎలెక్టర్లకు నోటీసులు దాడి చేసి వెంటనే వారి నుండి తగిన ఆధారం తీసుకొని అప్లోడ్ చేసే విధంగా బిఎల్ఓ లకు సోమ, మంగళవారాల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు అదనపు కలెక్టర్ రెవెన్యూ టి వినోద్ కుమార్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఈఆర్వోలు, ఏ ఈ ఆర్ వో లు, సూపర్వైజర్లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలకు ఒక న్యాయం, అగ్రవర్ణాలకు ఒక న్యాయమా

### బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ, ఆగస్టు 22 (మీడియా టుడే):**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలను అణిచివేస్తున్న కాంగ్రెస్ నాయకుల అహంకార ధోరణి నీ విమర్శిస్తూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కూడా ఎంతోమంది అగ్రవర్ణాలు ప్రభుత్వం పై ముఖ్యమంత్రి పై మంత్రులపై ఎన్నో అనుచిత వ్యాఖ్యలు చేసిన పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ మంత్రి అయినటువంటి కొండా సురేఖ కూతురు చేసినటువంటి వ్యాఖ్యలకు కొండా సురేఖకు నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణ నాయకులు నిత్యం ముఖ్యమంత్రిని మంత్రులను విమర్శిస్తున్న కూడా పట్టించుకోని ప్రభుత్వం పార్టీ ఒక బీసీ మహిళ మంత్రి కూతురు చేసిన ఆరోపణలకు మంత్రికి నోటీసులు కూడా యావత్ బీసీ సమాజం అంతా గమనిస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం అగ్రవర్ణాల పార్టీయేనా అగ్రవర్ణాలు ఓట్లు వేస్తేనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందా.. అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు బీసీల అణిచివేత ధోరణి తప్ప బీసీల అభ్యున్నతికి కృషి చేసింది ఏమీ లేదు. కొంతమంది ఎమ్మెల్యేలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కొండా సురేఖ ను మంత్రి పదవి నుంచి తొలగించాలని సమావేశమైన ఎమ్మెల్యేలు గత ఎంతో కాలంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, చిన్నరెడ్డి వంటివాళ్ళు ప్రభుత్వం పై మంత్రులపై ముఖ్యమంత్రి పై ఎన్నో అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై నేటికి నోరుమెలుపని ఎమ్మెల్యేలు సిగ్గులేకుండా ఒక బీసీ మహిళ పదవి నీ తొలగించాలి అని సమావేశం ఏర్పాటు చేసినప్పుడే మీ రాక్షస బుద్ధి ప్రజలకి అర్థమయిందని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసం కోల్పోయిందన్న విషయం ఎమ్మెల్యేలు గమనించాలి. రేపు నియోజకవర్గాలలో ఓట్లు వేసేది బీసీలు అది గుర్తుం చుకొని ముందుకు సాగితే మంచిదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్క నాగేశ్వరరావు, బిసి సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ దాసరాజు జయరాజ్, బీసీ జెసి పట్టణం కో కన్వీనర్ మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై కార్మిక కవాతు

**- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి .సురేష్**

**ఏఐటియుసి రాష్ట్ర 4వ మహాసభల కార్మిక ములాఖాత్ ప్రచారోద్యమం**



**మహబూబ్‌నగర్. ఆగస్టు22(మీడియా టుడే):-**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మిక హక్కుల సాధనకై ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభల సందర్భంగా సెప్టెంబర్ 6న కార్మిక కవాత్ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ తెలిపారు. సెప్టెంబర్ 6,7, 8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరగనున్న ఎఐటియుసి రాష్ట్ర నాలుగవ మహాసభల నేపథ్యంలో కార్మిక ములఖాత్ ప్రచారోద్యమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-కార్మికులు బ్రిటిష్ కాలం నుండే అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు,హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ మెడలు వంచి 1923లో ప్రమాద నష్టపరిహార చట్టం, 1926లో ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేసుకొని చట్టం, 1936లో వేతనాల చెల్లింపు చట్టం, 1947 లో పారిశ్రామిక వివాదాల చట్టం,1948లో కనీస వేతన చట్టం, 1948లో ఫ్యాక్టరీల చట్టం, 1948 కార్మిక రాజ్యా బీమా చట్టం, 1952లో ప్రావిడెంట్ ఫండ్ చట్టం, 1961 లో ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1965 లో బోనస్ చట్టం, 1970లో కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ చట్టం, ఐదు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న కార్మికునికి గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1986లో బాల కార్మిక వ్యవస్థని చేత చట్టం, 1988లో దుకాణాల సంస్థల చట్టం, 1995లో ఉద్యోగుల పెన్షన్ పథకం, 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం, 2005లో ఉపాధి హామీ చట్టం, 1961లో అప్రెంటిస్ చట్టం, 1981లో వెహికల్ పొల్యూషన్ కంట్రోల్ చట్టం, 1966 లో బీడీ సిగర్స్ వర్కర్స్ యాక్ట్, 1976లో బీడీ వర్కర్స్ వెల్ఫర్స్ సెస్ యాక్ట్, 1923 లో ఇండియన్ అబాలిషన్ యాక్ట్, 1968లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ యాక్ట్, 1981లో సినిమా వర్కర్ థియేటర్స్ వర్కర్స్ యాక్ట్, 1948లో కోర్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ యాక్ట్, 1983లో ఎమిగ్రేషన్ వర్కర్స్ యాక్టు, 1938లో ఎంప్లాయర్ లయాబిలిటీ చట్టం, 1959 లో ఎంప్లాయిమెంట్ ఎంక్లేవ్ యాక్ట్, 1993లో మాన్యువల్ ఎంప్లాయిస్ పెన్షన్స్ స్కీం, 1976లో సమాన పనికి సమాన వేతనం, 1976లో మైగ్రేట్ వర్కర్స్ యాక్ట్, 1946లో లేబర్ వెల్ఫేర్ ఫండ్, 1961లో మోటర్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యాక్ట్, 1963 లో పర్సనల్ ఇన్సూరెన్స్ నష్టపరిహార చట్టం, 1942లో వారాంతపు సెలవులు, 1955లో వర్కర్స్ జర్నలిజం యూనియన్ యాక్ట్ లాంటి దాదాపు 44 కార్మిక చట్టాలను పోరాట సాధించుకున్నది దేశంలో తొలి ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ లుగా విభజించి 29 కార్మిక చట్టాలను పూర్తిగా రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో సాధించుకునే ఎనిమిది గంటల పని దినం పోయి 12 గంటల పని విధానం ప్రవేశ పెట్టారని దీని ఫలితంగా కార్మికుల తీవ్రమైన శ్రమదోపిడికి గురయ్యే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. సంఘం పెట్టుకునే హక్కు కూడా కోల్పోయారని అన్నారు. కార్మిక వర్గం దేశంలో పెను సవాళ్ళను ఎదుర్కొంటున్నదని అన్నారు. కార్మికులు ఎప్పటికప్పుడు మార్క్సిజం వెలుగులో పయనిస్తూ శ్రామిక రాజ్య స్థాపనకై పోరుబాట సాగించాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 6న కార్మిక వర్గం పెద్ద ఎత్తున కరీంనగర్ కార్మిక కవాతు కు కదలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ యూనియన్ నేతలు కార్మికులు రంగన్న,మొగులయ్య,జే.నరసింహ, బాలకోటి,వెంకటన్న, భీమయ్య, అంజలయ్య, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ,రవి, రాఘవేందర్, యుగంధర్ రెడ్డి,మున్నా, శంకర్,శేఖర్, శ్రీశైలం,రామస్వామి, వసంత, చంద్రకళ,జ్యోతి, అనిత, చెన్నమ్మ, అంజలి,శ్రీదేవి,పద్మ, నిరీక్షణ,నిర్మల,దేవి తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 22):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎం.కె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 15 న రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చేపట్టడం జరిగిందని,ఈ స్మార్ట్ రేషన్ కార్డ్ ఏటీఎం కార్డు సైజులో అత్యధిక క్యూఆర్ కోడ్ కలిగి ఉంటుందని,ఈ పాత రేషన్ కార్డు బదులుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు వాటర్ ప్రూఫ్ కార్డులను కలిగి ఉంటుందని,ఈ కార్డు భద్రత ఫీచర్లలో 9 రకాల సెక్యూరిటీ ఫీచర్లను కలిగి ఉంటుందని,గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ యొక్క కుటుంబ సభ్యులకు రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని,ఈ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డ్ అప్లై చేసుకున్న వెంటనే సంబంధిత అధికారి కొత్త రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మేనిఫెస్టోలో సన్న బియ్యం పథకం హామీ పెట్టడం జరిగిందని. అందులో భాగంగానే ప్రజా ప్రభుత్వ పాలన ఏర్పడిన తర్వాత ఈ సన్న బియ్యం పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరిగిందని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నమెంట్ సంక్షేమ పథకాలలో రేషన్ కార్డులలో పేర్లు లేక ఆ సంక్షేమ పథకాలు ఆగిపోయే సందర్భాలు చాలా ఉన్నాయని, అలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రజా ప్రభుత్వం అందరికీ స్మార్ట్ రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగిందని.ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రతి కుటుంబం పెద్ద కొడుకు లాగా భావించుకుంటూ వారు పెట్టిన సన్నబియ్యం పథకం గురించి ప్రతి పేదవాడు మూడు పూటలా ధనిక, పేద,అని తేడా లేకుండా అందరూ కడుపునిండా ఆనందంతో అన్నము తినడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు,రేషన్ కార్డు డీలర్లు, రేషన్ కార్డ్ లబ్ధిదారులు,వివిధ శాఖ అధికారులు,ప్రజలు ,మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# 31 మంది జీవితాల్లో వెలుగులు నింపిన జనతా ట్రస్ట్

**విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు**



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 22(మీడియా టుడే న్యూస్ )**
పేదల కంటి వెలుగు కోసం జనతా ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు మరోసారి మంచి స్పందన లభించింది. నల్లబెల్లి మండల ప్రజల కోసం జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో, శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శ్రీ కాంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ శిబిరంలో వందలాది మంది కంటి పరీక్షలు చేయించుకోగా, వైద్యుల పరీక్షల అనంతరం 31 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. దీంతో వారిని ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించి, అత్యాధునిక వైద్య విధానంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు .ఆపరేషన్లు విజయవంతంగా పూర్తికావడంతో 31 మంది లబ్ధిదారులు తిరిగి కంటి చూపును పొంది, ఆరోగ్యంగా శనివారం నల్లబెల్లికి చేరుకున్నారు. ఎన్నో ఏళ్లుగా దృష్టి లోపంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆపరేషన్ చేయించుకోలేక ఇంటికే పరిమితమైన వారికి తిరిగి చూపు రావడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. "జనతా ట్రస్ట్ వల్లే మాకు మళ్లీ కంటి చూపు వచ్చింది. ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ట్రస్ట్ అండగా నిలిచింది. జనతా ట్రస్ట్ చైర్మన్ గోగుల అర్వ ప్రతాప్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం" అంటూ భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సేవే మా లక్ష్యం.. ప్రజల ఆరోగ్యమే మా బాధ్యతజనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల అర్వ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ఉచితంగా అందించడమే తమ లక్ష్యమన్నారు. 31 మంది జీవితాల్లో తిరిగి కంటి వెలుగులు నింపడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు."ప్రజా సేవే మా లక్ష్యం.. ప్రజల ఆరోగ్యమే మా బాధ్యత" అనే లక్ష్యంతో జనతా ట్రస్ట్ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు.

# అబద్ధపు కేసుల తీరుతెన్నులపై సదస్సు

**రెండు రోజుల సమావేశాన్ని నిర్వహించిన గీతం కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 22 :**
అబద్ధపు కేసుల తీరుతెన్నులను పరిశీలించి, తగిన మార్గదర్శనం చేసేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన కౌటిల్యా స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కె.ఎస్.పి.పి.) ఆగస్టు 21-22 తేదీలలో రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది. యుగాంతర్, ఇంటర్నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐ ఐటీ) హైదరాబాద్, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఈ సదస్సులో భారతీయ మహిళా హక్కుల న్యాయవాది, కార్యకర్త, రచయిత్రి, ( మజ్లిస్ ) సహ వ్యవస్థాపకురాలు ఫ్లావియా ఆగ్నెస్ కీలకోపన్యాసం చేశారు. న్యాయ, న్యాయవాద రంగాలలో తనకున్న విస్తృత అనుభవాన్ని ఉపయోగించి, ఆమె ముఖ్యంగా గృహ హింస, లింగ సమానత్వం వంటి రంగాలలో తప్పుడు కేసుల భావన చుట్టూ ఉన్న ఆందోళనలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సదస్సులో తప్పుడు కేసుల ఆరోపణల చుట్టూ ఉన్న సంక్లిష్టతలను, న్యాయ, దర్యాప్తు ప్రక్రియలపై వాటి ప్రభావాన్ని పరిశీలించే పరిశోధన పత్రాలను సమర్పించారు. ఇందులో భాగంగా, 'చట్టపరమైన కేసులు, న్యాయ ప్రక్రియలు', 'మహిళల ఫిర్యాదులు, దర్యాప్తు ప్రక్రియలు', 'ప్రజా చర్చలో తప్పుడు కేసులు' వంటి అంశాలను చర్చించారు. వివాహ చట్టం, ( పోక్సో ) కేసులు, మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, అత్యాచార కేసులు, అఘాయిత్యాల నివారణ చట్టం, గృహ హింస చట్టాలలో తప్పుడు కేసుల సమాచారం, కథనాలను పరిశీలిస్తూ పరిశోధకులు పత్రాలను విశదీకరించారు. ఈ సదస్సులో 'అన్నింటినీ అనుసంధానించడం: పోలీసు ఫిర్యాదుల అనుభావికత', 'తప్పుడు కేసుల చర్చ' అనే అంశాలపై ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సమస్య చట్టపరమైన, సామాజిక కోణాలను చర్చించడానికి న్యాయవాదులు, పరిశోధకులు, పాత్రికేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ ముక్తా గుప్తా, వసుధా నాగరాజ్ తో జరిపిన సంభాషణతో కూడిన ఒక ప్రత్యేక సమావేశం ఈ చర్చలను మరింత సుసంపన్నం చేసింది. జస్టిస్ గుప్తా తన అనుభవం, నైపుణ్యాన్ని ఉపయోగించి ఈ సమస్యలపై న్యాయపరమైన దృక్పథాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో 'ఎ నైట్ ఆఫ్ ఫెమినిస్ట్ షార్ట్ ప్లేస్'తో పాటు 'విక్రమ్-బేతాల్' అనే సాంస్కృతిక ప్రదర్శ నలు కూడా ఉన్నాయి. ఇవి లింగం, చట్టం, సమాజంపై ఒక సృజనాత్మక దృక్పథాన్ని అందించి, ఆలోచింపజేశాయి. తొలుత, కె.ఎస్.పి.పి.కి చెందిన డాక్టర్ వసుధా కట్జు స్వాగతోపన్యాసం చేయగా, భారత పూర్వ రాయబారి, కె.ఎస్.పి.పి. డీన్ సయ్యద్ అక్బరుద్దీన్ ప్రారంభోపన్యాసం చేశారు. కె.ఎస్.పి.పి.కి చెందిన గాయత్రి కెరెఖివత్ వందన సమర్పణ చేశారు. ఈ సదస్సు విద్యావేత్తలు, న్యాయవాదులు, పరిశోధకులు, కార్యకర్తలు, విద్యార్థులను ఒకచోట చేర్చి, తప్పుడు కేసులు అనే భావనను, చట్టంలోనూ, ప్రజా చర్చలలోనూ అటువంటి కథనాలు ఏవిధంగా ప్రచారంలో ఉన్నాయి, వాటిని ఎలా అర్థం చేసుకుంటున్నారు అనే అంశాలను విమర్శనాత్మకంగా పరిశీలించడానికి ఒక అంతర్-విభాగ వేదికను అందించింది. ఈ సమావేశం విలువైన అంతర్దృష్టులను అందించినందుకు, అలాగే సంభాషణ, అభ్యసనానికి అవకాశాన్ని కల్పించినందుకు ఇందులో పాల్గొన్నవారు ప్రశంసించారు.




## రుద్రారం, పాశంమైలారం, చిట్కుల్ వార్డుల్లో

# రూ.2.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 22 :**
ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం, పాశం మైలారం, చిట్కుల్ వార్డుల్లో సుమారు రూ.2.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డును సమానంగా అభివృద్ధి చేయడంతో పాటు, కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను నిరంతరం కొనసాగిస్తూ.. ఇస్నాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్, మాజీ ఎంపీపీలు శ్రీశైలం యాదవ్, గాయత్రి పాండు, కౌన్సిలర్లు పాండు, సంధ్య నవీన్ రెడ్డి, లత వెంకటేష్, రాజు, ఆంజనేయులు, వెంకటేష్, అరుణ్, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా, అసీయ బేగం, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, కృష్ణ, రాజు, బంద రాజు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తాం: ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్**

**జగదేవ్‌పూర్,ఆగస్టు 22: (మీడియా టుడే)**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి శివలక్ష్మి జహంగీర్ అన్నారు .శనివారం జగదేవ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు అందక అనేక మంది పేదలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు నాణ్యమైన సన్నబియ్యం ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని



తెలిపారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు దయానందరెడ్డి, గాలి రెడ్డి, అమర రాము, అజీమ్, వార్డు సభ్యులు ఆంజనేయులు, వెంకటేష్, మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాద్రి పృథ్వీరాజ్ తన్వీశ్రీల వివాహ వార్షికోత్సవం



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 22 :**
బీఆర్ఎస్ నాయకులు, ఎండీఅర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ తన రాజకీయ ప్రస్థానంతో పాటు ప్రజా సేవలోనూ అంకితభావంతో ముందుకు సాగుతూ, సమాజ శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు. పృథ్వీరాజ్ రాజకీయ, ప్రజా సేవా ప్రయాణంలో తన్వీశ్రీ సహకారం, ప్రోత్సాహం ఎంతో విలువైనది. మాద్రి పృథ్వీరాజ్, తన్వీశ్రీ ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్ పిఅర్ యువసేన ఆధ్వర్యంలో వారి నివాసంలో కేక్ కట్ చేసి, ఆత్మీయ వాతావరణంలో వివాహ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీఅర్ యువసేన సభ్యులు దంపతులకు హృదయపూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, పట్టణ ప్రముఖులు ఆత్మీయులు ముదిరాజ్ దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు, పాతపల్లి గ్రామాల్లో నూతన వధూవరులకు ఆశీర్వదించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 22**
పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు లోని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేంద్రం కూతురు,పాతపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ కార్యక్రమాలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆత్మీయంగా పలకరించి, ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబ సభ్యులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ని ఆత్మీయంగా స్వాగతించి, ఆయన రాకపై ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యా రెడ్డి వడ్డె ఈశ్వర్ సాయినాథ్ కౌన్సిలర్ వేణు వడ్డె రమేష్ పెంచికలపాడు గోవిందు నాయుడు సర్పంచ్ యాదమ్మ పరిశరాము సర్పంచ్ చైతన్య భారతి వేణు నర్సింహా రాములు నర్సింహ పాతపల్లి గోవిందు నాయుడు రామాంజి యూసనయ్య గోవర్ధన్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్యనికి పెద్దపీట.. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



**మునగాల ఆగస్టు 22 మీడియా టుడే-:**
మండల పరిధిలోని నరసింహపురం గ్రామపంచాయతీలో. పారిశుద్ధ్య కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామంలో ప్రతి వీధి వీధిలో ఉన్న. డ్రైనేజీలు. శుభ్రపరచి. దోమల మందు. పిచికారి చేసి... తదుపరి డ్రైనేజీ లో. బ్లీచింగ్ పౌడర్ ను.చల్లి. దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని. అదేవిధంగా నేడు రాత్రి మరొకసారి. దోమల మందును. పొగ ద్వారా దోమలు వ్యాప్తి చెందకుండా. తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ. .. గ్రామంలో. పారిశుద్ధ్యానికి .. పెద్దపీట వేస్తూ పరిసరాలను ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో. వీధులను శుభ్రం చేస్తూ. ప్రతి శుక్రవారం వైద్య సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ. గ్రామంలో ఉన్న వీధులతోపాటు. గ్రామ ప్రజలు కూడా వారి వారి ఇల్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని. . అలాగే. గ్రామంలో ఎలాంటి నీటి కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని. . ఎప్పటికప్పుడు విద్యుత్ వీధి దీపాలను. ఏర్పాటు చేస్తూ ప్రజలు ఎలాంటి అసౌకర్యాలకు లోను కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని. అలాగే ప్రజలు కూడా.. సహకరించి.. వీధుల్లో చెత్త వేయకుండా. రోడ్లమీద... పశువులను కట్టేయకుండా. .. ఎవరు బహిరంగ మలవిసర్జన చేయకుండా. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలని. గ్రామాన్ని పచ్చదనం పరిశుభ్రతలో. ముందు ఉంచాలని. దీనికి గ్రామ ప్రజలందరూ సహకరించాలని కోరారు.. ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన .ప్రశాంత్. వార్డు సభ్యులు షేక్ అజీజ్ మియా పచ్చిపాల అశ్విని వీరబోయిన నరేష్. కేసగాని కామేశ్వరి . రేవూరి కళ్యాణి . మీసాల బిక్షం. గ్రామ పెద్దలు.బొమ్మ చిన్న వెంకన్న. కేశ గాని వెంకన్న. రేవూరి బాబు. పంచాయతీ కార్యదర్శి బాలరాజు. గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి సమన్వయ సమావేశం



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 22:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించి సమన్వయ సమావేశం నిర్వహించారు.2026 సెప్టెంబర్ 12వ తేదీ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో,అధిక సంఖ్యలో కేసులను రాజీ మార్గంలో పరిష్కరించి, కక్షిదారులకు త్వరితగతిన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి శ్రీమతి జి. సబిత,సీనియర్ సివిల్ జడ్జి--కమ్--చైర్మన్, మండల న్యాయ సేవా కమిటీ,రామన్నపేట అధ్యక్షత వహించారు. సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్నకుమారి,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి శ్రీ డి. సత్యయ్య పాల్గొన్నారు.జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను గుర్తించి,సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకొని వీలైనన్ని ఎక్కువ కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల సమయం,వ్యయం ఆదా కావడంతో పాటు కక్షిదారులకు త్వరితగతిన న్యాయం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు.ఈ ఈ కార్యక్రమంలో రామన్నపేట సబ్-ఇన్‌స్పెక్టర్, మోత్కూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు కోర్టు కానిస్టేబుళ్లు హాజరయ్యారు.జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా నిర్వహించేందుకు న్యాయశాఖ,పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని,కేసుల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించాలని సమావేశంలో సూచించారు.జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, ఎక్కువ సంఖ్యలో కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు సహకరించాలని మండల న్యాయ సేవా కమిటీ, రామన్నపేట కోరింది.

# అలుపెరుగని పోరాటం కొనసాగించిన ఉద్యమ కిరీటం సురవరం

## సురవరం సుధాకర్ రెడ్డి కి ఘనంగా జోహార్లు అర్పించారు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, ఆగస్టు 22:రామన్నపేట,ప్రతినిధి**
ప్రజా ఉద్యమాల కోసం జీవితమంతా పోరాడిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ సెంటర్లో సిపిఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారుసిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో జన్మించి సురవరం సుధాకర్ రెడ్డి నల్లగొండ జిల్లాకు విడదీయరాని అనుబంధం ఉంది అని అన్నారు నల్లగొండ గడ్డపై వామపక్ష ఉద్యమాల కు నాయకత్వం వహించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. నల్లగొండ లలోక్ సభ స్థానం నుండి పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికై ప్రజలకు విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు.ముఖ్యంగా సాగు నీరు ప్రాజెక్టులను ఎస్ ఎల్ బి సి శ్రీశైలం ఎడమ గట్టు కాలువ డిండి ఎత్తిపోతల పథకం తదితర అంశాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు రైతులకు ప్రజల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటం కొనసాగించాడని కొని ఆడాడుసిపిఐ జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి ఎప్పుడు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల పక్షాన నిలిచిన ఉద్యమ నాయకుడు అని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే నిజమైన నివాళులు అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రచ్చయాదగిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య,సీనియర్ కామ్రేడ్స్ బాలగోని మల్లయ్య,ఊట్కూరి భగవంతం,వీరమల్ల వెంకటయ్య, గంగాపురం యాదయ్య, గంగాపురం వెంకటయ్య, పర్స సుదర్శన్, కళ్లం యాదయ్య, ఊట్కూరి కృష్ణ,వీసం గాలయ్య,పల్లె మల్లేశం ,సిహెచ్ మల్లేశం, రచ్చ దయాకర్,గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఏఈఆర్ఓలు పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలి**

**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి**

**బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి.**

**పాలంపేట, చల్వాయి పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన భారత ఎన్నికల సంఘం కార్యదర్శి.**

**నవీన్ కుమార్, కార్యదర్శి, భారత ఎన్నికల సంఘం.**



**ములుగు జిల్లా ఆగష్టు22(మీడియా టుడే)**
ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు .ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించేందుకు తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్, శనివారం ములుగు జిల్లాలో పర్యటించారు.జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను నవీన్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిస్థితి, ఓటర్లకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, బీఎల్ఓల పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.గోవిందరావుపేటమండలం చల్వాయి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో చేపడుతున్న క్షేత్రస్థాయి కార్యక్రమాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.చల్వాయి గ్రామ ప్రజలతో కూడా ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. ఓటర్ల జాబితాలో పేర్లు, వివరాల పరిశీలన, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయి పరిస్థితిని తెలుసుకున్నారు. బీఎల్ఓలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని నవీన్ కుమార్ స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఏవైనా సమస్యలు, లోటుపాట్లు ఉంటే ముందుగానే గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏఈఆర్ఓలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించాలని, కేవలం కార్యాలయ స్థాయి సమీక్షలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో బీఎల్ఓల పనితీరు, ఓటర్లకు అందుతున్న సేవలు, పోలింగ్ కేంద్రాల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని సూచించారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నవీన్ కుమార్, కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ--2026 పురోగతిపై ఏఈఆర్ఓలు, సంబంధిత ఎన్నికల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు, డూప్లికేట్‌గా నమోదైన వారి వివరాలను ఎన్నికల సంఘం నిబంధనలకుఅనుగుణంగా పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.109--ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొత్తం 308 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అధికారులు సమీక్షలో వివరించారు. ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మొత్తం 2,09,128 మంది ఓటర్లు ఉండగా, వారిలో 1,01,964 మంది పురుషులు, 1,07,143 మంది మహిళలు, 21 మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 11,308 నో మ్యాపింగ్ కేసులు, 30,326 అనామలీస్ కేసులు కలిపి మొత్తం 41,634 కేసులు ఉన్నాయని అధికారులు వివరించారు. వీటిపై విచారణ నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.నో మ్యాపింగ్, అనామలీస్ కేసులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి కేసులో వాస్తవ పరిస్థితిని నిర్ధారించిన అనంతరమే నిర్ణయం తీసుకోవాలని నవీన్ కుమార్ సూచించారు. ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.బీఎల్ఓలు తమ పరిధిలోని ప్రతి ఓటరుకు అందుబాటులో ఉండాలని, ఓటర్ల జాబితాలో వివరాలకు సంబంధించి ప్రజలకు అవసరమైన సమాచారం, సహకారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత ఏఈఆర్ఓలు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి దశను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా పూర్తి చేయాలని, ఓటర్ల జాబితా స్వచ్ఛత, ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ కృష్ణవేణి, 10 మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీం, డిటి నితీష్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్‌ను శక్తి పాలసీలో కలపడాన్ని విరమించుకోవాలి

## జీవో నెంబర్ 97ను రద్దు చేయాలి





**కోస్గి మీడియా టుడే ఆగస్టు 22 :**
బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ. పాలిటెక్నిక్ కాలేజీ ఎదుట బైఠాయించి నిరసన చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'శక్తి' స్కీమ్, జీవో-97ను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని అన్నారుఇంజనీర్లు కావలసిన విద్యార్థులను లేబర్ డిపార్ట్మెంట్లోకి తీసుకురావడం దుర్మార్గమని అన్నారు స్కిల్ యూనివర్సిటీ పేరుతో మోసం చేస్తూ పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ను శక్తి పాలసీలోకి కలపడం చేయడం తీవ్రమైన అన్యాయమని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించలేకనే ఈ యొక్క పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ ను ఎత్తివేసే కుట్రలో భాగమే ఈ శక్తి పాలసీలో కలపడం అని అన్నారు.

భవిష్యత్తులో పాలిటెక్నిక్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఘోరంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి రేవంత్ రెడ్డి సర్కార్ అని డిమాండ్ చేశారు.ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీ బిడ్డలు ఇంజనీర్లు అయ్యే అవకాశాన్ని కాలరాస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తక్షణమే ఈ అనాలోచిత నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలి శక్తి పాలసీని జీవో నెంబర్ 97 రద్దు చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఇంకా పోరాటాలను ఉధృతం చేస్తామని కొడంగల్ ఖాడా కార్యాలయాన్ని నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని పాలిటెక్నిక్ విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కోస్గి బి ఆర్ ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సీముల కోనేరు సాయప్ప, బెజ్జు నర్సింలు, శ్రీనివాస్ పాకిరప్ప, చెనప్ప , బిఆర్ఎస్వి నాయకులు కొలు నరేష్ ,వినయ్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్వి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ బిఆర్ఎస్వి నారాయణ పేట జిల్లా అధ్యక్షులు కోరం శివరాజ్ రెడ్డి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు

**-35 మంది విద్యా వాలంటీర్లతో విజయవంతమైన ప్రయోగం.. ఇప్పుడు 100 విద్యా వాలంటీర్లతో మరింత విస్తరణ.**

**దేశానికి ఆదర్శంగా శతశాతం కార్యక్రమం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**

**-శతశాతం అద్భుతమైన కార్యక్రమం: కలెక్టర్ ఖుష్బూ గుప్తా.**




**మహబూబ్‌నగర్, ఆగస్టు22(మీడియా టుడే):-** విద్యార్థులను సరైన మార్గంలో నడిపించడంలో సమాజంలోని ప్రతి ఒక్కరికీ బాధ్యత ఉందన్నారు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో నిర్వహిస్తున్న శతశాతం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడీఓసీ సమావేశ మందిరంలో నూతనంగా నియమించిన విద్యా వాలంటీర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలోఉపాధ్యాయులు,తల్లిదండ్రులుపజాప్రతినిధులు, అధికారులు, తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను చిన్న వయస్సు నుంచే గమనిస్తూ వారి ఆలోచనా విధానం, ప్రవర్తన, చదువుపై ఆసక్తి వంటి అంశాలను పరిశీలించాలని సూచించారు. సరైన సమయంలో పిల్లలపై దృష్టి పెట్టకపోతే వారు చెడు మార్గం వైపు వెళ్లే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే విద్యా వాలంటీర్ల వ్యవస్థను ప్రత్యేకమైన బాధ్యతతో రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యా వాలంటీర్లు కేవలం పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తున్నారా, హోంవర్క్ చేస్తున్నారా, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తున్నారా, వారి ప్రవర్తన ఎలా ఉంది, చదువులో ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశాలను నిరంతరం గమనించాలని సూచించారు. ఉపాధ్యాయులకు సిలబస్ పూర్తి చేయడం, పాఠ్య ప్రణాళికలు రూపొందించడం, పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వానికి సంబంధించిన వివిధ నివేదికలు సమర్పించడం వంటి అనేక బాధ్యతలు ఉంటాయని చెప్పారు. అలాంటి సమయంలో విద్యా వాలంటీర్లు విద్యార్థులను ప్రత్యేకంగా గమనించి వారి ప్రతిభ, సమస్యలు, ఆలోచనా విధానం వంటి అంశాలను ఉపాధ్యాయులతో పంచుకోవడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చన్నారు. విద్యార్థులకు చిన్న వయస్సు నుంచే సబ్జెక్టుపై అవగాహన, కాన్సెప్ట్‌పై పట్టు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. అందుకే 3డీ యానిమేషన్లు, డిజిటల్ లెర్నింగ్, యానిమేటెడ్ పుస్తకాలు, డిజిటల్ బోర్డులు వంటి ఆధునిక పద్ధతులను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. సాంకేతికతను విద్యలో సమర్థవంతంగా వినియోగించడం వల్ల విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి, ఆలోచనా శక్తి పెరుగుతుందని చెప్పారు. ప్రయోగాత్మక విధానాల ద్వారా పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం కూడా మెరుగుపడిందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో చిన్నచిన్న మార్పులు తీసుకురావడం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచవచ్చని, అందుకే మూస పద్ధతులకు భిన్నంగా పరిశోధనాత్మకంగా, నిరూపితమైన విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యా వాలంటీర్ల కార్యక్రమాన్ని తొలుత 35 మందితో నిర్వహించి మంచి ఫలితాలను సాధించామని తెలిపారు. ఆ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రస్తుతం 100 మంది విద్యా వాలంటీర్లతో మరింత విస్తృత స్థాయిలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ప్రారంభించిన ఈ మోడల్ భవిష్యత్తులో రాష్ట్రస్థాయి, దేశస్థాయి మోడల్‌గా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. విద్యా వాలంటీర్ల శిక్షణ కార్యక్రమాలకు సబ్జెక్ట్ నిపుణులు, ఉపాధ్యాయులు ఎంతో దూరం నుంచి వచ్చి శిక్షణ అందించారని ఆయన తెలిపారు. తెల్లవారుజామునే ప్రయాణించి శిక్షణా శిబిరాలకు హాజరై విద్యార్థులకు బోధించి, వారి సందేహాలను నివృత్తి చేస్తున్న నిపుణులు, ఉపాధ్యాయుల సేవలను ఆయన అభినందించారు. "మన పిల్లల భవిష్యత్తు కోసం మనం చేస్తున్న కార్యక్రమంగా భావించి ఉపాధ్యాయులు, విద్యా వాలంటీర్లు, సబ్జెక్ట్ నిపుణులు అందరూ సంపూర్ణ సహకారం అందించారని, ఈ సమిష్టి కృషితో మహబూబ్‌నగర్ నియోజకవర్గం లో నిర్వహిస్తున్న విద్యా వాలంటీర్ల వ్యవస్థ మోడల్‌ను దేశానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తాం" అని అన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ విద్యా వాలంటీర్ల కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫలితాలు ఒక్క రోజులో సాధ్యం కావని, అయితే ఫలితాలు వచ్చినప్పుడు అవి ఎంతో గొప్ప అనుభూతి అందిస్తాయని చెప్పారు. ఒక గ్రామం నుంచి ప్రారంభమయ్యే విద్యా విప్లవం మండలం, జిల్లా, రాష్ట్రం, దేశం మొత్తం అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. మహిళలను విద్యా వాలంటీర్లుగా నియమించడం ద్వారా నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మరింత పటిష్టంగా, సురక్షితంగా ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు అంతస్తుల భవనం కూలి ముగ్గురు దుర్మరణం

**నాణ్యత లేని కట్టడాలపై చర్యలు తీసుకోవాలి- రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 22:** అంజయ్య నగర్ కాలనీ లో 50 గజాలలో 6 అంతస్తుల భవనం నాణ్యత లేకుండా కట్టడం వలన భవనం కూలి పక్కన ఉన్న అపార్ట్మెంట్ పై పడిపోయి ఉమేష్ , మోహబాత్ అనే ముగ్గురు మధ్యప్రదేశ్ కార్మికులు చనిపోయారని , పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని తెలియగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆదుకోవాలని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య నగర్ గచ్చిబౌలి , హై టెక్ సిటీ ప్రాంతాలకు దగ్గరలో ఉండటం వలన అద్దెలకు ఆశపడి 50 ,60 ,80 ,100 గజాలలో ,6,7,8,9 అంతస్తుల భవనాలు కడుతున్నారని, అడ్డుకుని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ రాజకీయ నాయకులు లంచాలకు అలవాటు పడి అడ్డుకోకపోగా అండగా ఉండి ఇలాంటి ఘటనలకు కారకులవుతున్నారని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, గతంలో కూడా చాలా సార్లు అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ లలోని అక్రమ కట్టడాలపై కంప్లైంట్లు ఇవ్వడం జరిగిందని, అయిన కానీ పట్టించుకునే పరిస్థితి లేదని, ఈ అక్రమ కట్టడాల వలన పార్కింగ్ కు ఇబ్బంది,.రోజు పొంగుతున్న డ్రైనేజ్, సరైన నాళాలు లేవు, కనీసం వాటర్ ట్యాంకర్ వెళ్ళే పరిస్థితి లేదు, అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు మేల్కొని నాణ్యత లేని, అక్రమ అధిక అంతస్తులు భవనాలపై సర్వే నిర్వహించే వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు, చనిపోయిన వారికి, ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం గాయాల పాలైన వారికి ఆసుపత్రి ఖర్చులకు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని, అధికారాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, నాయకులు మన్యం కొండ సాగర్, ధనరాజ్, సరోజ రెడ్డి, ఆమని, మల్లికార్జున్, మరియు స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

**నిజామాబాదు ఆగష్టు 22 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్‌లో రూరల్ లో నూతన తహసీల్దార్, రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఆధునిక వసతులతో నిర్మించనున్న ఈ కార్యాలయ భవనాలు ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన పరిపాలనా సేవలు అందించేందుకు దోహదపడనున్నాయి.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నిజామాబాద్ స్థానిక ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణ, కవిత తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




# అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలింపు

## ముగ్గురిపై కేసు



**సూర్యాపేట బ్యూరో (మీడియా టుడే):**

ప్రభుత్వం పేద ప్రజలకు సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై నూతన్‌కల్ పోలీసులు కేసు నమోదు చేశారు. నూతన్‌కల్ ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్ (ఎస్) మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన చలమల వీరస్వామి, అతని కుమారుడు చలమల లెనిన్‌తో పాటు మిర్యాల గ్రామానికి చెందిన పీడీఎస్ బియ్యం డీలర్ కృష్ణారెడ్డి వద్ద నుంచి సుమారు 25 క్వింటాళ్ల బియ్యాన్ని కిలోకు రూ.15 చొప్పున కొనుగోలు చేశారు.అనంతరం బియ్యాన్ని అశోక్ లేలాండ్ మినీ గూడ్స్ వాహనం (టి ఎస్-07-యుజె-0634) లో మామిళ్లమడవ గ్రామ శివారులోని కోళ్లఫారానికి తరలిస్తుండగా, నూతన్‌కల్ పోలీసులు మిర్యాల గ్రామ శివారులో వాహనాన్ని తనిఖీ చేసి పట్టుకున్నారు. వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని,బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, విక్రయించడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.

# వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న దేప దంపతులు

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**ఆగస్టు 22 న్యూస్**



తిరుమల: తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని =ఖ పురం డివిజన్ మాజీ కార్పొరేటర్, +ఎవీజ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ౄజజ ప్రతినిధి దేప సురేఖ భాస్కర్ రెడ్డి దంపతులు తిరుమల తిరుపతిలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు తీసుకుని, తమ వైవాహిక జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, భక్తులు వారికి శుభాకాంక్షలు తెలిపారు

# రేషన్ కార్డుల పంపిణీ చేసిన కౌన్సిలర్



**కోస్గి మీడియా టుడే ఆగస్టు 22 :** మున్సిపల్ 5వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కౌన్సిలర్ ఓంప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ తదితర సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం రేషన్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవయ్య, నాయకులు వెంకటయ్య, వీరప్ప గౌడ్, మల్లయ్య గౌడ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో హత్య గావించబడిన ఉపాధ్యాయురాలికి నివాళి



**నడిగూడెం, ఆగస్టు 22(మీడియా టుడే)-**

నడిగూడెం మండలం సిరిపురం ప్రాథమిక పాఠశాల-2లో శనివారం నల్ల బ్యాడ్జీలతో కొండమల్లేపల్లిలో హత్యగావించబడిన ప్రిన్సిపల్ రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఉపాధ్యాయులు మౌనం పాటించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ-- బడిలో గురువులే కాకుండా, ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా పిల్లలకు క్రమశిక్షణ, భయం, భక్తితో పాటు, సమాజం పట్ల, పెద్దల పట్ల, మర్యాదను నేర్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల టీచర్లు సుజాత, జ్యోతి, ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్ అనూష, పాఠశాల సిబ్బంది రసూల్, మణెమ్మ, చందన, తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్‌పల్లి, ఆగస్టు 22:**

కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ టెంపుల్ బస్టాప్ సమీపంలో మెగా అభిమానుల ఆధ్వర్యంలో పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. చిరంజీవి కేవలం సినీ రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ముఖ్యంగా రక్తదాన కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. చిరంజీవి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జనసేన నాయకులు, మెగా అభిమానులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

## కళాకారులను అభినందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 22:**



శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా క్రాంతి కూచిపూడి నాట్యాలయ బృందం క్రాంతి నారాయణ ఆధ్వర్యం లో వారిశిష్య బృందం "భామ విజయం" సీత ఒక పురాతన ప్రేమ కథ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.సీత చరితాన్ని అశోక వనం లో మొదలు పెట్టి బాల్య సంఘటనలు, కల్యాణ ఘట్టాలు, వనవాస విశేషాలు, రావణ అపహరణ సంఘటనలను క్రాంతి వారి బృందం తో చక్కని ప్రదర్శన ఇచ్చారు. నకిరేకల్ ఎం ఎల్ ఏ వేముల వీరేశం , డాక్టర్ ఎల్ వి గంగాధర శాస్త్రి , కళారత్న డాక్టర్ ఎస్ పి భారతి, డాక్టర్ మమతా రఘువీర్ ఆచంట, సత్య వాణి, గౌర ప్రసాద్ అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22(మీడియా టుడే):
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కార్యదర్శి కావలి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి జీవితాంతం పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం పోరాడిన ప్రజా నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపిన మార్గంలో సీపీఐ ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, బండి నర్సింహా, ములుగు నర్సింహా, ఎస్. సూర్యం, జంగిలి నర్సింహా, గుండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కుంటల నిర్మాణంతో భూగర్భ జలాల అభివృద్ధి
## జిల్లా కలెక్టర్ దివాకర.టిఎస్

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం : రైతుల పొలాల్లో నిర్మిస్తున్న నీటి కుంటలు (ఫారం పాండ్లు) భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన రైతు అర్వపల్లి వెంకటేశ్వర్లు పొలంలో నిర్మిస్తున్న నీటి కుంటను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రధాన రహదారి నుంచి సుమారు 600 మీటర్ల మేర డొంక రహదారిలో నడుచుకుంటూ వెళ్లి నీటి కుంట నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నీటి కుంటల నిర్మాణం వల్ల వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, ఆ నీరు భూమిలోకి ఇంకి సమీపంలోని బోర్లు, బావుల్లో భూగర్భ జలమట్టం పెరుగుతుందని అన్నారు. నీటి నిల్వలు పెరగడం వల్ల భవిష్యత్తులో మత్స్య సంపద అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ పొలాల్లో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం నీటి కుంట నిర్మాణం, పనుల పురోగతి, రైతులకు కలిగే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, రైతులకు ఉపయోగపడే విధంగా పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, గ్రామపంచాయతీ సర్పంచ్ కొండ కృష్ణవేణి, గ్రామపంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజేందర్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో సేవా కార్యక్రమాలు



నాచారం, ఆగస్టు22(మీడియా టుడే):
విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ సత్యనారాయణ అన్నారు. కురుమిద్ద గ్రామ మాజీ వార్డు సభ్యుడు బందె రాజేందర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఆయన అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పరీక్షా సామగ్రి, నోట్‌బుక్‌లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధికి తనవంతు సహకారం కొనసాగిస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు, అభిమానులు పాల్గొన్నారు.

## గందరగోళంగా ఖమ్మం జిల్లా గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ

**ఉదయ్ స్వేరో వారియర్,మాజీ అధ్యక్షుడు**

**స్వేరో నెట్వర్క్ ఫౌండర్,ప్రెసిడెంట్ భీమ్ వారియర్స్ ఖమ్మం జిల్లా**

**కనీసం నాలుగు,ఐదు రోజుల సమయం ఇవ్వకుండా**

**ప్రకటనలు చేయడంపై తల్లిదండ్రుల్లో ఆందోళన**

మీడియా టుడే ఖమ్మం ఆర్సి



ఖమ్మం: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని 13 గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు పెద్ద సంఖ్యలో సీట్లు మిగిలిపోయినట్లు తెలుస్తోంది. అయితే, మిగిలిన సీట్ల వివరాలను ప్రకటించిన రోజే స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సీట్లు ఎన్ని మిగిలాయో తెలుసుకోవడానికి, సంబంధిత విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి తగినంత సమయం ఇవ్వకపోవడం సరైన విధానం కాదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరోజులోనే ప్రకటన చేసి, అదే రోజున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించడం వల్ల దూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు సమాచారం చేరడం కష్టమవుతోందని, అర్హులైన అనేక మంది విద్యార్థులు ఈ అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటున్నారు. కనీసం నాలుగు నుంచి ఐదు రోజుల ముందుగానే స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రకటించి ప్రతి విద్యార్థికి, తల్లిదండ్రులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మిగిలిన సీట్ల వివరాలు, అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, స్పాట్ అడ్మిషన్ తేదీ, సమయం తదితర వివరాలను స్పష్టంగా ప్రకటించి, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని వారు కోరుతున్నారు.

# ప్రజలను ఇబ్బంది పెడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

**పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యంపై మంత్రి పొంగులేటి ఆగ్రహం**

**భూభారతి సదస్సులు, సాదాబైనామా అర్జీలను వెంటనే పరిష్కరించాలి**

**రూ.230కే సిమెంట్ బ్యాగ్.. పేదల సొంతింటి కల సాకారం**

**నిజామాబాద్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు స్థల పరిశీలన**

**ఉమ్మడి నిజామాబాద్ లో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన**



నిజామాబాదు ఆగస్టు 22 (మీడియా టుడే ప్రతినిధి):
రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏడాదిన్నర లోపు వ్యవసాయ భూములతోపాటు ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. శనివారం నాడు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నాగారంలోని నిర్మితి కేంద్రంలో ఇందిరమ్మ హౌసింగ్ టవర్స్ కోసం స్థలాన్ని పరిశీలించారు. అలాగే పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఆ తర్వాత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు అందజేశారు. అనంతరం కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే మాత్రం ఎంతటివారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని . భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖా స్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కా రంలో జాప్యం చేస్తున్న తహసీల్దార్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం రీ సర్వే చేపడుతోందని తెలిపారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే కొనసాగుతోందన్నారు. రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా, పట్టణం, గ్రామం, గూడెం, తండా అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని స్పష్టం చేశారు. పట్టణాలు, నగరాల్లో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని ప్రముఖ పట్టణాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్‌లో ప్రయోగాత్మకంగా టవర్స్ నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిర్మాణ వ్యయం తగ్గించేందుకు సిమెంట్ బ్యాగ్‌ను కేవలం రూ. 230కే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద కుటుంబాలపై నిర్మాణ భారం తగ్గించడంతో పాటు ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 43వ డివిజన్‌లోని పాముల బస్తీలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం పూర్తయిన ఇళ్లను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు సకాలంలో అందుతున్నాయా, నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తమ సొంతింటి కలను సాకారం చేసిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారుల సంతోషంలో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని మంత్రి పేర్కొంటూ, నూతన గృహ ప్రవేశం చేసుకున్న కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వస్త్రాలను బహూకరించారు. చివరి దశలో ఉన్న ఇళ్లను కూడా పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐడీఓసీని ఆనుకుని నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంత్రి పరిశీలించారు. పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిధుల కొరత లేదని, పనులు పూర్తయిన 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ భవన సముదాయాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి హౌసింగ్ శాఖకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్య పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మంది లబ్ధిదారులకు ఇళ్లు అందిస్తామని మంత్రి వెల్లడించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు పూర్తి పారదర్శకంగా, అర్హత ప్రాతిపదికన జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లను కలుపుకుని ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అయ్యే వరకు విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో పేదలకు తగిన స్థాయిలో ఇళ్లు నిర్మించలేదని విమర్శించిన మంత్రి, గత ప్రభుత్వంలో అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే బాధ్యతను ప్రజా ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, డాక్టర్ భూపతి రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, హౌసింగ్ శాఖ ఎండీ గౌతమ్, కలెక్టర్ భవేష్ మిశ్రా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**మెగా అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలు.. విద్యార్థులకు సేవా కార్యక్రమాలు**

**తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**



**అమీన్పూర్, ఆగస్టు 22 (మీడియా టుడే)**
:పద్మభూషణ్, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్‌పై అభిమానాన్ని కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాల రూపంలో చాటుకున్నారు. ఉదయం మియాపూర్‌లోని సాయిరంగా థియేటర్ వద్ద చిరంజీవి 50 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి అభిమానులు సంబ రాలు జరుపు కున్నారు. అనంతరం జూబ్లీహిల్స్, అశోక్ నగర్, జ్యోతి థియే టర్, పటాన్‌చెరు అంబేద్కర్ విగ్రహం, ఇస్నాపూర్ చౌరస్తా, రుద్రారం, గణేష్‌గడ్డ తదితర ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని దంగేటి సత్యనారాయణ సందర్శించి రక్తదాతలను అభినందించారు. అనంతరం అక్కడ కేక్ కట్ చేసి చిరంజీవి జన్మదిన వేడుకలను నిర్వహించారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే జోగిపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వాటర్ ప్యూరిఫికేషన్ ఫిల్టర్‌ను విరాళంగా అందించారు. విద్యార్థులకు పెన్నులు, స్వీట్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. బొల్లారంలోనూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, కౌసల్యనగర్‌లో ఏర్పాటు చేసిన మెగా క్యాంపును దంగేటి సత్యనారాయణ సందర్శించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా దంగేటి సత్యనారాయణ మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. చిరంజీవి చూపిన సేవా స్ఫూర్తితో భవిష్యత్తులోనూ రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు సహాయ కార్యక్రమాలు, పేదలకు అండగా నిలిచే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మెగా అభిమానులు శివరాజు, శర్మ, రామారావు, బుజ్జి, గణపతిరావు, శ్రీనాథ్ సుబ్బారావు, అప్పారావుతో పాటు పలువురు అభిమానులు పాల్గొన్నారు. తెలంగాణ మెగా యూత్ ఫోర్స్ వెస్ట్ జోన్ కన్వీనర్ దంగేటి సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమాలు అభిమానుల సందడితో ఉత్సాహభరితంగా సాగాయి.

## మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినం సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం





**కూకట్‌పల్లి:** మెగాస్టార్, పద్మవిభూషణ్ డా. చిరంజీవి 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని రామ్యా గ్రౌండ్స్‌లో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సందీప్ ధన్‌పాల్, అరవింద్ చెర్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. చిరంజీవి సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి ప్రజలు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు యువత, అభిమానులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్‌రావు, తూము శ్రావణ్‌కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి, జున్ను సాయి శ్రీనివాస్, వాలా వాలా నాయుడు, రాంబాబు నాయుడు, ఉపేందర్‌రెడ్డి, జి.ఎల్.ఎన్.రెడ్డి, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదిన వేడుకల్లో పర్యావరణ పరిరక్షణకు అభిమానుల వినూత్న కార్యక్రమం



**మీడియా టుడే ఆగస్టు 22మిర్యాలగూడ: ( నల్లగొండ జిల్లా బ్యూరో )**
మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన చిరంజీవి అభిమానులు వినూత్నంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. అవంతిపురం గుట్టలో సుమారు 20 వేల గానుగ, చింత, వేప తదితర విత్తనాలను చల్లి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు స్వామి నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అభిమానులు తెలిపారు. మొక్కలు పెరిగేలా విత్తనాలు చల్లడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు అవిరెండ్ల సందీప్ కుమార్, కందిగంటి సంజీవ, మాసరి కళ్యాణ్, కందికంటి విష్ణు, దైద పవన్, కందికంటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. చిరంజీవి జన్మదిన వేడుకలను పర్యావరణ పరిరక్షణతో ముడిపెట్టి నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## కేవలం మేడిగడ్డ వద్ద మాత్రమే ప్రస్తుతం నీటి సామర్థ్యం ఉంది

**ఇచ్చిన హామీలు అమలు చేయమంటే నాకు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదు అంటారు...**

**ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కన్నెపల్లి పంపు హౌస్ నుండి నీటిని ఎత్తి పోయాలి..**

**ఇప్పటికీ ఎస్సారెస్పీ ఫేస్ వన్ ఫేస్ టు నిజాంసాగర్ ప్రాజెక్టులకు నీరు ఇచ్చే అవకాశం ఉంది..**

**గోదావరి బేసిన్ లో 418 టీఎంసీగా నీటిని సామర్థ్యం ఉంటే ప్రస్తుతం అక్కడ 170 టీఎంసీల నీరు మాత్రమే ఉంది..**

**గతంలో కోటి 40 లక్షల ఎకరాలలో వ్యవసాయం చేస్తే ఇప్పుడు అది 70 లక్షలకు పరిమితమైంది..**



**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 22**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..మార్చి ఏప్రిల్ మాసం నుండే శాస్త్రవేత్తలు చెప్తున్నారు ఎలినో ప్రభావం వలన రాష్ట్రంలో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుంది అని..నీరు ఎక్కడ నిల్వ ఉంటే అక్కడనుండి మనం దాన్ని వినియోగించుకోవాలి... అని బి ఆర్ ఎస్ పార్టీ చెప్తుంది..దాన్ని స్వీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి సిద్ధంగా లేరు..గోదావరి బేసిన్ లో 418 టీ ఎం సి కెపాసిటీల నీటి నిల్వ సామర్థ్యం...కానీ ఈరోజు కేవలం 170 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది..నీరూ సింగరేణి కి కావాలి..కేవలం ఒక్కరోజు మాత్రమే ఇచ్చారు..గతంలో ఎండాకాలంలో కూడా 5 వేల క్యూసెక్కుల నీరు కేవలం మేడిగడ్డ వద్ద మాత్రమే ఉంటుంది..ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే కోరుట్ల ఎమ్మెల్యేకు మాట్లాడే అర్హత లేదు అంటారు..అమలు కానీ వాగ్దానాలు ఇచ్చే అర్హత నాకు లేదు..ఇప్పటికైనా మీ హామీలు అమలు చేయండి..సాగునీటికి తాగునీటికి విద్యుత్కు నీరు విడుదల చేయండి...ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కన్నేపల్లి పంప్ హౌస్ నుండి నీటిని ఎత్తి అన్నారం సుందిళ్ల బ్యారేజీ లో నింపాలి..ఎస్సారెస్పీ ఫేస్ 1ఫేస్ 2 మరియు నిజం సాగర్ కూడా నీళ్లు సరఫరా చేయవచ్చు..నీటి ఇబ్బందితో కోటి 40 లక్షల ఎకరాలకు పండించాల్సిన పంట కేవలం 70 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితమైంది..ఎల్లంపల్లి కెళ్ళి కేవలం 15 టిఎంసిల నీరు మాత్రమే ఇప్పటివరకు లిఫ్ట్ చేశారు..ఈరోజు కూడా ఎస్సారెస్పీ కి 1000 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుంది..శ్రీ పద ఎల్లం పెల్లికి వచ్చే 250 క్యూసెక్కుల నీటితో చిన్న చిన్న చెరువులు కూడా నిండవు..ఇది ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారి గణాంకాల ప్రకారం తెలుపుతుంది..ఎస్ ఆర్ ఎస్ పి కి మరియు శ్రీ పద ప్రాజెక్టుకు నీటి నిలువ లేదు కానీ లక్ష్మీ బ్యారేజ్ కు ఇప్పటికీ ఐదు టీఎంసీల నీరు పోతుంది.ముఖ్యమంత్రి చేసే చిల్లర పనులకు కేంద్రం కూడా విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదు..ఈ విలేకరుల సమావేశంలో జెడ్పీ మాజీ చైర్పర్సన్ దావా వసంత, శీలం ప్రియాంక, ఆవారి శివ కేసరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను త్వరగా అమలు చేయాలి

**250 గజాల ఇంటి స్థలం, రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలి**






**ఉప్పల్, ఆగస్టు 22 (మీడియా టుడే ప్రతినిధి)**
ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి న్యాయం చేయాలని అఖిలపక్ష తెలంగాణ ఆధ్వర్యంలో అల్వాల్ జేఏసీ ప్రాంగణంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు పటోళ్ల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్‌తో పాటు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆయన పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంద శోభన్‌బాబు, పుట్నాల కృష్ణ, ఏర్పుల దయాకర్, దొమ్మటి కిరణ్‌కుమార్‌రావు, కీర్తి శ్రీనివాస్, రవి, సురేష్, అనిల్, రాజు, వెంకటేష్ యాదవ్, జి. హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మెడికల్ దుకాణాల్లో ప్రమాదకర మందులు విక్రయిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - జాతీయ రహదారులపై ఆక్రమణలు, అనధికార పార్కింగ్ లపై కఠినంగా వ్యవహరించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి - జిల్లాలో కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా సీసీటీవీ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నాం : జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 12**
జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగానికి పూర్తిగా అడ్డుకట్ట వేసి డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డితో కలిసి కలెక్టర్ ఎన్‌కార్డ్ కమిటీ (మాదక ద్రవ్యాల నిరోధక సమన్వయ కమిటీ సమావేశం), రోడ్డు భద్రత టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ఘటనలు నమోదు కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా డిగ్రీ కళాశాలలు, మెడికల్ కళాశాల, జేఎన్‌టీయూ తదితర విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులకు కల్లు విక్రయించకుండా ఎక్సైజ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయాలపై నిరంతరం నిఘా ఉంచి, ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలపై తనిఖీలు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆల్ప్రాజోలం, ట్రామడాల్ వంటి ప్రమాదకర మందులను విక్రయించే మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇప్పటివరకు జిల్లాలో 52 మెడికల్ షాపులపై దాడులు నిర్వహించగా, 12 షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలు గుర్తించామని, అందులో 10 షాపుల లైసెన్సులు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలను క్రియాశీలం చేయాలి అన్ని విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీలను వెంటనే పూర్తిస్థాయిలో క్రియాశీలకంగా పని చేసే విధంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నెలా కమిటీ సమావేశం నిర్వహించి, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు .విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా ముందస్తు అవగాహన కల్పించడంతో పాటు, అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించేలా విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు భద్రతా చర్యలు పటిష్టం చేయాలిజిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారులపై ఆక్రమణలు, అనధికార పార్కింగ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారికి చలాన్లు, జరిమానాలు విధించాలని, అయినప్పటికీ నిబంధనలు పాటించని వారిపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయాలని సూచించారు.కొత్తకోట ప్రాంతంలో జాతీయ రహదారి సంస్థ ప్రమాదాల నివారణలో భాగంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. లారీలు, ఇతర ట్రాన్స్‌పోర్టర్లు పార్కింగ్ సదుపాయాలను వినియోగించేలా ఫుడ్ పిరమిడ్ పార్కింగ్ స్థలం వద్ద స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాతీయ రహదారులతో పాటు అంతర్గత రహదారులు కూడా సురక్షితంగా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు: జిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డిజిల్లా ఎస్పీ డి. సునీతారెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా ప్రతిరోజూ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో ఇప్పటికే యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ అవి పూర్తిస్థాయిలో క్రియాశీలంగా లేవని, ఈ నెల నుంచి యాంటీ డ్రగ్ కమిటీలను పూర్తిస్థాయిలో క్రియాశీలం చేసి, విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.
అలాగే జిల్లాలో కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా సీసీటీవీ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై నిఘా పెంచి, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
సమావేశంలో డి.ఎస్.పి బాలాజీ నాయక్, డిటిఓ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ, డీ ఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, జాతీయ రహదారుల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్‌బుక్‌కు శాఖలవారీగా కచ్చితమైన వివరాలు సమర్పించాలి



**నిర్మల్ కలెక్టరేట్:( మీడియా టుడే) ఆగస్టు 22, 2026**
సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీకి సంబంధించి శాఖలవారీగా పూర్తి వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ లు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనపై వివిధ శాఖల అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక శాఖ అందించిన ప్రామాణిక నమూనా ప్రకారం క్షేత్రస్థాయిలో అవసరమైన సమాచారాన్నిసేకరించాలని సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రచురించే హ్యాండ్ బుక్ జిల్లా అధికారిక రికార్డుగా నిలుస్తుందని, శాఖల వారీగా ఇచ్చే గణాంకాలలోఎలాంటి తప్పులు లేకుండా పూర్తి కచ్చితత్వం ఉండాలని స్పష్టం చేశారు. అలాగే సమాచారం పునరావృతం కాకుండా ఉండేందుకు వివిధ శాఖల అధికారులు ఒకరికొకరు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. అధికారులు సమర్పించే ఈ సమగ్ర నివేదికలు జిల్లా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో సరిగ్గా చేర్చడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సమాచార సేకరణ, నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, సిపిఓ గంగారెడ్డి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్ అభివృద్ధికి మరో అడుగు

**రూ.8.19 కోట్ల పనులకు శ్రీకారం - ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ప్రతి కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే జీఎంఆర్**




**అమీన్పూర్,ఆగస్టు 22 (మీడియా టుడే):**
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, కాలనీల్లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు.శనివారం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని మారుతి హిల్స్, సాయి అంబిక కాలనీ, పిఎన్ఆర్ కాలనీ, నరేంద్ర నగర్, సాయిరామ్ ఎంక్లేవ్, శంకర్ గ్రీన్ హోమ్స్, బృందావన్ టీచర్స్ కాలనీ, నవ్య నందనవనం, నర్రేగూడెం రాజీవ్ గృహకల్ప తదితర కాలనీల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.8.19 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

**పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్న జీఎంఆర్**
కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, యూజీడీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ప్రతి ఇంటికీ తాగునీరు**
అమీన్పూర్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తున్నామని జీఎంఆర్ తెలిపారు. ఇప్పటికే అనేక ప్రాంతాలకు తాగునీటి సరఫరా అందిస్తున్నామని, కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు కూడా తాగునీరు అందించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

**ప్రభుత్వ స్థలాలు, పార్కుల పరిరక్షణ**
కాలనీల్లోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంచడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ కోసం అవసరమైన మేరకు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించారు.

**విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం**
అమీన్పూర్‌లో కొత్త కాలనీలు వేగంగా విస్తరిస్తుండటంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన సబ్‌స్టేషన్లు, అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**పనుల నాణ్యతపై ప్రజలు పర్యవేక్షించాలి**
ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని జీఎంఆర్ అన్నారు. పనుల నాణ్యతను ప్రజలు పర్యవేక్షిస్తూ లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.అమీన్పూర్‌లో అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, డీఈ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, కొల్లూరి మల్లేష్, బిజిలి రాజు, నవనీత జగదీష్, బోయిని బాలమణి బాలరాజు, యూసుఫ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, నల్ల మాధవరెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, మకాం మల్లేష్, బాల్ రెడ్డి, చంద్రశేఖర్, నరసింహ రెడ్డి, ఐలాపూర్ నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వరలక్ష్మి, సాయి తేజలకు ఆశీస్సులు అందించిన చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**మీడియా టుడే ఆగస్టు 22 మిర్యాలగూడ ) నల్గొండ జిల్లా బ్యూరో )**
మిర్యాలగూడ పట్టణంలోని తూడి ఫంక్షన్ హాల్‌లో యాదగిరిపల్లి గ్రామానికి చెందిన కన్నెకంటి ప్రవీణ్--కృష్ణవేణి దంపతుల కుమార్తె వరలక్ష్మి పెళ్లికూతురు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగార్జున చారి హాజరై కాబోయే నూతన వధువు వరలక్ష్మిని ఆశీర్వదించారు.అదేవిధంగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన విట్రోస్ సంస్థల చైర్మన్ రాకేష్ సోదరుడు సాయి తేజ పెళ్లికొడుకు కార్యక్రమంలోనూ వారు పాల్గొని కాబోయే నూతన వరుడిని ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు శు





భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వాటర్ ట్యాంక్ తండా సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు రవీందర్ నాయక్, ధనావత్ సూర్య నాయక్, మల్లెబోయిన నాగేందర్, కొండేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బీసీలను విస్మరిస్తే జాతీయ స్థాయిలో నిరసనలు చేపడతాం

### బిసి సంఘం జాతీయ అధ్యక్షులు : జాజుల శ్రీనివాస్ గౌడ్




**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 22**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విచ్చేసిన సందర్భంగా వలిగొండ మండల బిసి సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో వలిగొండ ప్రెస్ క్లబ్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. పత్రికా సమావేశంలో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను విస్మరిస్తేసెప్టెంబర్ 24న బిసి సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో నిరసనలు తెలుపుతామని ఈ సందర్భంగా తెలిపారు. బిసి కులాల జనగణన చేపట్టాలని జాతీయ స్థాయిలో శాంతి యుతంగా నిరసనలు చేస్తామని అదేవిధంగా సెప్టెంబర్ 25న హైదరాబాదులో బిసి సంఘాలు ప్లీనరీ సమావేశాలు నిర్వహించి బిసిలకు తగు న్యాయం జరిగే వరకూ నిరసనలు తెలుపుతామని ఈ సందర్భముగా తెలిపారు.నవంబరు నెలలో జాతీయస్థాయిలో బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని పత్రిక సమావేశంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల మధు, వలిగొండ పట్టణం యువజన సంఘం అధ్యక్షులు నానంచర్ల రమేష్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు పాటికొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు నరేష్ ప్రజాపతి, గూడూరు భాస్కర్, పబ్బు స్వామి తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## కొత్త పింఛన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు22(మీడియా టుడే):**

సెర్ప్ తెలంగాణ మార్గదర్శకాల ప్రకారం చేయూత పింఛన్ల కింద అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జి ఎంపీడీవో జంగయ్య తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులతో పాటు ఫైలేరియా, డయాలసిస్, తలసేమియా, సికిల్‌సెల్, హీమోఫీలియా బాధితులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అర్హులు అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 31లోగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## అన్ని వయస్సుల వారికి ఫిజికల్ లిటరసీ లక్ష్యం




**ఇబ్రహీంపట్నం,ఆగస్టు22(మీడియా టుడే):**

తెలంగాణలో అన్ని వయస్సుల ప్రజలకు 100 శాతం ఫిజికల్ లిటరసీ అందించడమే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ (వైఐపీఈఎస్యూ) లక్ష్యమని వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపీనాథన్ తెలిపారు. శనివారం జిల్లా స్థాయిలో ఫిజికల్ లిటరసీ కార్యక్రమం అమలుపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్చువల్ ఓరియంటేషన్‌లో అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ కేవలం యువతకే పరిమితం కాదని, చిన్నారులు, యువత, వృద్ధులు ప్రతి ఒక్కరూ శారీరక చైతన్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రామస్థాయిలో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రజలను ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి, శ్రీమతి ఎస్. స్వర్ణలత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీమతి జి. శాంతి శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## 1BHKఇండ్లను అర్హులకు కేటాయించాలి




సూర్యాపేట / హుజుర్ నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్టు 22. హుజూర్ నగర్ లోని సీతారామస్వామి గుట్ట వద్ద నిర్మించిన 1బీఎఖ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ (ఎర్రాణ) పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ సోమగాని నరేందర్ గౌడ్ సర్కార్ ను డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ లో స్థానికంగా ఉన్న వారి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ గౌడ్ మాట్లాడుతూ,+.నా.వీం.చీశీ.7 నిబంధనల ప్రకారం అనగా స్థానిక నివాసి గా ఉంటూ దారిద్ర్య రేఖకు దిగువన ఉండి అద్దె ఇంటిలో నివసిస్తున్న వారికి మరియు ఒంటరి మహిళలకు భర్త చనిపోయిన స్త్రీలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ సొంత ఇంటి స్థలం ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలం కలిగి ఉండి గుడిసె లో కానీ, గడ్డితో కప్పబడిన గల ఇంటిలో కానీ, మట్టి గోడలు గల ఇంటిలో కానీ, రేకుల కప్పు గల ఇంటిలో కానీ మరియు పెంకుటిల్లు లో నివసిస్తున్న వారిని లబ్ధిదారులుగా గుర్తిస్తూ 1దీఎఖ ఇశీడ్లను కేటాయించాలనీ లేనిపక్షంలో అర్హులై ఉండి ఇండ్లు రానటువంటి పేద ప్రజలతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

# వృద్ధులకు అండగా నిలవాలి

### చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు

**వృద్ధులకు బిస్కెట్లు పంపిణీ చేస్తున్న చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు,**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 22**

వృద్ధాప్య దశలో ఉన్నవారికి ఆత్మీయత, భరోసా ఎంతో అవసరమని, వారు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా న్యాయ సేవా సంస్థ అండగా ఉంటుందని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. మధుసూదన్‌రావు అన్నారు. ప్రపంచ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తి పట్టణంలోని డి డబ్ల్యు ఓ, పి బి ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సెక్రటరీల ఆదేశాల మేరకు ఎం. మధుసూదన్‌రావుతో పాటు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. పవన శేషసాయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వృద్ధులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులతో పాటలు పాడించి, వారితో సరదాగా గడుపుతూ ఉత్సాహపరిచారు. జీవితంలో వృద్ధాప్యం ఒక ముఖ్యమైన దశ అని, ఈ దశలో వృద్ధులు ఒంటరితనానికి గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. వృద్ధులకు ఏవైనా సమస్యలు లేదా సహాయం అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని, న్యాయ సేవా సంస్థ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకురాలు పెరుమాళ్ళ వెంకటయ్య, వృద్ధాశ్రమకు ఆర్డినేటర్ బి.పద్మ, వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఖైదీలకు ఉచిత న్యాయసేవలు**

అనంతరం లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ మధుసూదన్‌రావు, శ్రీరామ్ ఆర్య, పవన శేషసాయి కల్వకుర్తి సబ్‌జైలును సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. జైలు పరిసరాలను పరిశీలించి, ఖైదీలకు అందుతున్న భోజనం, మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ తరఫున ఉచితంగా న్యాయవాదిని నియమించి న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండేలా న్యాయ సేవా సంస్థ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జైలు అధికారులు, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వాచ్య తండాలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి మండల పూజలు

**మీడియా టుడే ఆగస్టు 22 దామరచర్ల ( నల్లగొండ జిల్లా బ్యూరో )**



దామరచర్ల: మండలంలోని వాచ్య తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మండల పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో వాచ్య తండా గ్రామ ప్రజలు, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆంగోతు హథీరామ్ నాయక్, లావూరి మేగ్యా నాయక్, సోము సైదీ రెడ్డి, లావూరి శ్రీను నాయక్‌తో పాటు గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.

# ఇళ్ల స్థలాలకోసం టి డబ్ల్యూ జె ఎఫ్. ఆధ్వర్యంలోపాదయాత్ర చేసిన జర్నలిస్టులు

### పాదయాత్రకు సంఘీభావం తెలిపినపార్టీలు,ప్రజాసంఘాలు

### తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె ఖదీర్,కే శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి ఆగస్టు 22 మీడియా టుడే ప్రతినిధి**

పాలకులకుప్రజలకుమధ్య వారధిగాఉంటూసమాజాభివృద్ధి కోసం దశాబ్దాలుగా చేస్తున్న జర్నలిస్టుల సేవలను ప్రభుత్వం గుర్తించిచిరకాలకోరిక అయిన ఇళ్లస్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలో శనివారం చేపట్టిన పాదయాత్రలోజర్నలిస్టులు పాల్గొన్నారు. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో కూసుమంచి రోడ్డులోని స్థానిక బివిఆర్ పెట్రోల్ బంక్ నుండి ప్రారంభమైన జర్నలిస్టుల పాదయాత్రకు పాత్రికేయ మిత్రులు,వివిధపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఎదురేగి పూలమాలలు వేసి అపూర్వ స్వాగతం పలికారు.కోలాటం,డప్పు వాయిద్యాలు,డీజేతో కొనసాగిన పాదయాత్ర స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చేరుకుంది.తహసీల్దార్ రాంప్రసాద్ కుసమస్యలతో కూడినవినతిపత్రాన్ని అందించి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్ కు పాదయాత్ర చేరుకుంది.ఈ సందర్భంగా జర్నలిస్టు కే నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూగతఅనేక దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తినే నమ్ముకుని కుటుంబాలను త్యాగం చేసి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తమ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల జీవితాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారు తప్ప తమ జీవితాలలో వెలుగులునింపలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయమిత్రులకలంపోటుతో మారిన ప్రభుత్వాలు, పాలకులు వాళ్ళ బ్రతుకులను మార్చుకుంటున్నారని తప్ప జర్నలిస్టుల బాగోగులను ఏనాడు పట్టించుకోవడం లేదన్నారు. జర్నలిస్టుల జీవితాలను బాగు చేస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తాం, ఇండ్లు కట్టిస్తామంటూగొప్పలు చెప్పిన వివిధ పార్టీలు, నాయకులు గద్దెనెక్కినాక ఇచ్చిన హామీలను తుంగలోతొక్కుతున్నార నివిమర్శించారు ఇచ్చినహామీలనునిలబెట్టుకోవాలని పాలకులను మేల్కొల్పి కనువిప్పు కలిగించేందుకే టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో పాదయాత్రకుపిలుపుని చ్చామన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో తన కలం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు నైజాం దొరలను గడగడలాడించిన అమరజీవి జర్నలిస్టు షోయబుల్లాఖాన్ స్ఫూర్తితో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం నుండి పాదయాత్రను చేపట్టామన్నారు.ఈ పాదయాత్ర జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. పాదయాత్రకు అన్ని మండలాలలోని జర్నలిస్టు మిత్రులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సంఘీభావం, మద్దతు తెలియజేసి విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికైనా పాలకులు తక్షణమే స్పందించి జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయిం చితమకుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈసందర్భంగా సిపిఐ(ఎం) డివిజన్ నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మాదాసు వెంకన్న, బిజెపి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన సమస్యలను తక్షణమే ప్రభుత్వ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మారుతి నాగేందర్ రెడ్డి, యాస లక్ష్మారెడ్డి, భవాని,పవన్, తిరుపతిరావు,రాంబాబు, పెంద్ర అంజయ్య,దేగల వెంకటేశ్వరరావు ,కందికొండ శ్రీనివాసరావు,ఎన్ డి కర్ణ, దండా శ్రీనివాసరావు,మారేపల్లి రామదాసు, అచ్యుతరామయ్యలిక్కి హనుమంతరావు, సంజయ్, నారాయణ,మోర సైదులు,వీరకుమార్,ఇరుగు శ్రీను,దేవేందర్, శివాజీ. గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలి

### తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 22.**

రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా యూరియా అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. యూరియా పంపిణీలో అక్రమాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతోందని పేర్కొన్నారు.స్మార్ట్ ఫోన్లు వాడకంలో లేని రైతులు, పట్టాదారు పాస్ పుస్తకాలు లేని రైతులు, డిజిటల్ పరిజ్ఞానం కాని రైతులు ఈ యాప్ ద్వారా ఎరువులు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.సాంకేతిక సమస్యలు,సర్వర్ డౌన్ సమస్యల వల్ల ఎరువులు సకాలంలో అందడం లేదని, వెంటనే యాప్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు.పాత మాన్యువల్ విధానం ద్వారా ఎరువుల దుకాణాల వద్దే నేరుగా పాత పద్ధతిలో యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందజేయాలని, పట్టాదారు పాస్ బుక్ నిబంధనలను సడలింపు చేసి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులందరికీ యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అందజేయాలని తెలంగాణ రైతు ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి కోరారు.



## అనారోగ్య బాధితురాలికి రూ.3.50 లక్షల ఎల్.ఓ.సి అందజేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి/ మీడియా టుడే ఆగస్టు 22**

భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాయంపేట మండల కేంద్రానికి చెందిన దానం మేఘన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఎల్.ఓ.సి లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ.3లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని వ్యాధుల చికిత్స కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్.ఓ.సి ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తనకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి దానం మేఘన కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహణ- ఏఐఎస్ఎఫ్

**నిజామాబాద్ జిల్లా ( మీడియా టుడే) ఆగస్ట్ 22**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సుబోధ్ మాట్లాడుతూ, సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు.సురవరం సుధాకర్ రెడ్డి సేవలు, పోరాట స్ఫూర్తి విద్యార్థి లోకానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కిషోర్, నీరజ్, గణేష్, భాను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులసభలోమాట్లాడుతున్న సిపిఎం నాయకుడు పగిడి కత్తుల నాగేశ్వరావు




**నేలకొండపల్లి ఆగస్టు 22 మీడియా టుడే ప్రతినిధి**

ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు తలపెట్టిన పాదయాత్ర నేలకొండపల్లికి చేరింది ఇక్కడ జరిగిన సభలో సంఘీభావంగామాట్లాడుతున్న సిపిఎం పార్టీ మండల నాయకులు పగిడి కత్తుల నాగేశ్వరరావు.

## సరస్వతి విద్యాలయం పాఠశాలలో ఘనంగా బోనాలు ఉత్సవాల వేడుకలు



**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం ఆత్మకూరు(ఎం) పాఠశాలలో శ్రావణమాసం పురస్కరించుకొని అంబరాన్నంటిన బోనాల వేడుకలు.ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ అమ్మవారు మరియు పోతురాజు వేషాలలో చూపరులను ఆకట్టుకున్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ తొర్ర విష్ణు, పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నరసయ్య మరియు వైస్ ప్రిన్సిపాల్ కొమరిశెట్టి ఐలయ్య, ఉపాధ్యాయులు చెరుకు విష్ణు , యాసిన్, సుధాకర్ ,లలిత సంతోష ,మహేశ్వరి ,సంధ్య, మాధవి, రేణుక ,లక్ష్మి, లావణ్య, స్వాతి ,రోజా లు పాల్గొన్నారు.

# పాఠశాల పనులు వేగవంతం అనుకున్న గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ - పనులను పరిశీలించిన కలెక్టర్



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే ఆగస్టు 23**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మైలారం యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో నిర్మిస్తున్న పాఠశాల సముదాయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫుటింగ్, బేస్ కాంక్రీట్ పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. నాలుగు అకాడమిక్ బ్లాకులు, సీనియర్, జూనియర్ డార్మిటరీలు, వంటశాల, భోజనశాల, పరిపాలనా భవనాల నిర్మాణ ప్రణాళికలను పరిశీలించారు .నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యత విషయంలో రాజీ పడవద్దని సూచించారు. కాంక్రీట్ గోడల నిర్మాణంలో షియర్ వాల్ సాంకేతికతను వినియోగించాలని ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలోని చెట్లను తొలగించరాదని, అత్యవసరమైతే అటవీ శాఖ అనుమతులు పొందిన తర్వాతే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పాఠశాలలో 2,640 మంది విద్యార్థులు, 300 మంది సిబ్బందికి వసతి కల్పించనున్న నేపథ్యంలో 6 లక్షల లీటర్ల సామర్థ్యం గల భూగర్భ నీటి ట్యాంక్, 2 లక్షల లీటర్ల సామర్థ్యం గల పైభాగపు ట్యాంక్ నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణంతో పాటు అవసరమైన మౌలిక వసతులు అందేలా నిర్మాణ పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిజిఈడబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఏఈ జీవన్, సర్పంచ్ సమ్మయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ నుండి మాలి శంకర్ రెడ్డి సస్పెండ్



**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లయిగూడం గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటన బాధాకరం ఇలాంటివి చేసిన ఎవరిని ఉపేక్షించేది లేదని పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని తెలిపారు .ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాలి శంకర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. పార్టీకి నష్టం చేసే విధంగా ప్రవర్తించే వారు ఎంతటి వారైనా సహించేది లేదని అట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు .కొందరు వ్యక్తిగతంగా చేసే పనులను పార్టీపై రుద్ది బదునాం చేసే కుట్రలు జరుగుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్ ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తండ శ్రీశైలం గౌడ్ భాష బోయిన పాపయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్ కొరటికల్ ఉప సర్పంచ్ మామిడి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం

### డీఎస్సీడీవో శ్రీలత.

### - ప్రీ మెట్రిక్ విద్యార్థులపై దాడి ఘటనపై ఆరా

**మణుగూరు,ఆగస్టు 22(మీడియా టుడే)**




మణుగూరులోని ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌ను జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీఎస్సీడీవో) శ్రీలత శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఇటీవల ప్రీ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులను పోస్ట్ మెట్రిక్ విద్యార్థులు కొట్టినట్లు వచ్చిన సమాచారంపై ఆమె ఆరా తీశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఘటనకు దారితీసిన పరిస్థితులు, జరిగిన పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల కోసం కేటాయిస్తున్న అద్దె భవనాన్ని కూడా డీఎస్సీడీవో శ్రీలత పరిశీలించారు. భవనంలోని మౌలిక వసతులు, విద్యార్థులకు అనుకూలత, ఇతర అవసరాలను పరిశీలించి సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హాస్టళ్లలో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సీడీవీవో హనుమంతరావు, హాస్టల్ వార్డెన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ కవిత వెంకటేష్ గౌడ్ కూతురు వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య చిరుకానుక



**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన తండ కవిత వెంకటేష్ గౌడ్ కూతురు పెళ్లికి బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య సహకారంతో వివాహానికి చిరుకానుక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డి, జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ ఓబీసీ జిల్లా అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, పల్లెర్ల సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్,పల్లెర్ల ఎంపిటిసి సోలిపురం మల్లారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వస్తుపుల ఎల్లయ్య,మండల నాయకులు భాషాబోయిన పాపయ్య,పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు లోడి లింగస్వామి, పల్లెర్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సోలిపురం నరసింహారెడ్డి, పల్లెర్ల బిఎల్ఏ బూతు ఇంచార్జ్ గుండెబోయిన నవీన్ యాద,వ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తండ గోపీనాథ్,గుండెబోయిన నవీన్ కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో క్యారెట్‌లేన్ కొత్త స్టోర్ ప్రారంభం

### - రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభం



**ఉప్పల్, ఆగస్టు 22 (మీడియా టుడే ప్రతినిధి):**

టాటా గ్రూప్‌కు చెందిన ప్రముఖ ఆభరణాల బ్రాండ్ క్యారెట్‌లేన్ కొత్త స్టోర్ హబ్సిగూడలో ప్రారంభమైంది. వివిసి గ్రూప్స్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్టోర్‌ను ప్రారంభించారు.ఆధునిక డిజైన్లతో తేలికపాటి డైమండ్ ఆభరణాలు, రింగ్స్, ఇయర్‌రింగ్స్, నెక్లెస్‌లు, బ్రాస్‌లెట్స్, ఆధునిక మంగళసూత్రాలు అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. 100 శాతం సర్టిఫైడ్ డైమండ్స్, బీఐఎస్ హాల్‌మార్క్ బంగారంతో ఆభరణాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా డైమండ్ ఆభరణాలపై డైమండ్ ధరలో నేరుగా 30 శాతం తగ్గింపు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్యారెట్‌లేన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి



**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్, కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి ,జల్ది రాములు,జక్క దయాకర్ రెడ్డి,బొబ్బల లాల్ రెడ్డి,కసరబోయిన సత్తయ్య , కల్వల నర్సయ్య, మారుపాక అంజయ్య, మారుపాక యాదయ్య,ఎలిమినేటి దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# బోడుప్పల్ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు

### అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**ఉప్పల్ ఆగస్టు 22 (మీడియా టుడే ప్రతినిధి):**



బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ప్రజలకు, భక్తులకు బోనాల పండుగ సందర్భంగా టీఎన్ఎస్ బోడుప్పల్ అధ్యక్షుడు రామోల శ్రవణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని, ఉత్సవాలను విజయవంతం చేసేందుకు నిర్వాహకులకు సహకరించాలని కోరారు.

# బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని వదిలి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి

## సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు. : 22**
బస్వాపురం ప్రాజెక్టులో ప్రస్తుతం నిల్వ ఉన్న నీటిని వదిలి బునాది గాని చెరువు ద్వారా వలిగొండ మండలంలో భువనగిరి, వలిగొండ మండలాల తో పాటు ఆత్మకూరు, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు చెందిన పంట ఎండిపోతున్న పంట పొలాలను రక్షించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కందాడి సత్తిరెడ్డి లు డిమాండ్ చేశారు. శనివారం రోజు మండల పరిధిలోని కేర్చుపల్లి, మొగిలి పాక,తుర్కపల్లి గ్రామాల్లో ఆగస్టు 29,30,31 తేదీల్లో నిర్వహించనున్న సిపిఎం పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు విడుదల చేయడం ద్వారా పొలాలకు నీరు అందుతుందని వెంటనే నీటిని విడుదల చేసి బునాదిగాని కాలువ ద్వారా రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితి ఏర్పడడంతో పాటు వేలాది రూపాయల ఖర్చులతో పంట పొలాలను సాగూఖకున్న రైతులకు భూగర్భ జలాల కొరతతో నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం స్థానిక భువనగిరి ఆలేరు ఎమ్మెల్యేలు స్పందించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 29,30,31 తేదీల్లో భువనగిరి నుండి హైదరాబాద్ ఇందిరా పార్క్ వరకు జరుగు పాదయాత్ర, మహాధర్నాలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మొగిలి పాక గోపాల్, దయ్యాల మల్లేశం, పలుసం స్వామి, జక్క రాఘవరెడ్డి, కందగట్ల సాయి రెడ్డి, సల్ల ఐలయ్య, తుమ్మల సంజీవరెడ్డి, లోడే మల్లేశం, తుమ్మల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం

## అధికారుల పని తీరుపై సర్పంచులు అసంతృప్తి

**మీడియా టుడే ఎర్రుపాలెం:**
మండల కేంద్రంలోని ఎర్రుపాలెం ఎంపీడీవో ఏం ఎస్ ఎస్ శారదా దేవి అధ్యక్షతన శనివారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి ఫిరంగి హాజరై వివిధ శాఖల అధికారుల ప్రగతి నివేదిక వివరాలను విని తగు చూచనలు సలహాలిచ్చారు. ముఖ్యంగా విద్యాశాఖ మురళీమోహన్రావు తీరుపై అసంతృప్తివ్యక్తం చేస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, విచారణ చేపట్టకుండా ప్రతిదీ గుడ్డిగా నమ్మి ఆయన శాఖకు సంబంధించిన అధికారులకు వత్తాసు పలుకుతున్నాడని, పలు అంశాల్లో అవకతవకలకు పాల్పడ్డాడని,కొన్ని గ్రామపంచాయతీల పరిధిలోని పాఠశాలల అభివృద్ధి పనులకు సంబంధించి సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పశువుల డాక్టరు మహబూబాబాద్ నుంచి రైల్ ప్రయాణం చేస్తూ సమయం పాలన పాటించకుండా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మన మండలానికి అత్యధిక నిధులు మంజూరు చేస్తున్నారని దానికి మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేదవాళ్ళకి అందాలని సదుద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్న. ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు, 500 సబ్సిడీ గ్యాస్, సీసీ రోడ్లు, రైతు భీమా అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు ప్రతి ఒక్కరికితో




సమన్వయంతోపని చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఫిరంగి, తాసిల్దార్ సునీత ఎలిజిబెత్, ఎం పి ఓ కృష్ణ, వివిధ గ్రామ సర్పంచులు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 22):**
నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ కోరారు. అరుపులైన ఏ ఒక్కరి ఓటు హక్కును తొలగిపోకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శనివారం నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోలో ని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును తొలగిపోకుండా జాబితాలో కొనసాగించడమే అన్నారు. ప్రజల్లో అనుమానాలు అపోహలకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వాస్తవ సమాచారాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని మీడియా ప్రతినిధులను కోరారు. జిల్లాలో గతంలో 880 పోలింగ్ కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 910 కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు 2002 నాటి ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ కానీ 13,216 మందికి నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

**నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందొద్దు:-**
గుర్తించిన 1,15,851 మంది ఓటర్ల కు గత రెండు రోజులుగా నోటీసులు జారీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు నోటీసులు అందిస్తూ అవగాహన కల్పించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై అవగాహన లేక కొందరు ఓటర్లు అనవసరమైన ఆందోళన చెందే అవకాశం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు మీడియాతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై పూర్తి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# నల్లచెరువు కట్ట చెరువులో గుర్తుతెలియని మృతదేహం

## - డయల్-100 సమాచారంతో మృతదేహాన్ని వెలికితీసిన పోలీసులు

**ఉప్పల్, ఆగస్టు 22(మీడియా టుడే ప్రతినిధి):**
నల్లచెరువు కట్ట చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సుమారు 40 ఏళ్ల వయసున్న వ్యక్తి ఆకుపచ్చ టీషర్ట్ ధరించి చెరువులో మృతిచెంది ఉన్నట్లు పోలీసులు తెలిపారు. డయల్-100కు సమాచారం అందడంతో బ్లూకోట్-4 సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని చెరువు నుంచి వెలికితీశారు. అనంతరం అంబులెన్స్ ద్వారా గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ?కమలాపూర్--రామ్నగర్ రహదారిపై భారీ గుంత.. ప్రమాదాలకు ఆహ్వానం ములుగు జిల్లా, మీడియా టుడే: కమలాపూర్ నుంచి రామ్నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. రహదారి మధ్యలో ఏర్పడిన గుంత రోజురోజుకూ పెద్దదవుతుండటంతో ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో గుంత సరిగా కనిపించకపోవడంతో వాహనాలు అందులో పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గుంత వద్ద ప్రమాద సూచికలు లేకపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ రహదారి రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన మార్గం కావడంతో సంబంధిత రోడ్డు అధికారులు



వెంటనే స్పందించి గుంతను పూడ్చి, రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందుగానే అధికారులు స్పందించి వాహనదారుల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ అయోధ్య వాసవీ సత్రం ప్రాజెక్ట్ దిగ్విజయోస్తు

## ఆశీర్వదించిన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి





**హైదరాబాద్ :** శ్రీ అయోధ్య వాసవీ ఆర్యవైశ్య నిత్యాన్న సత్రం ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో తలపెట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సత్రం ( అయోధ్య వాసవీ సత్రం ) దిగ్విజయంగా పూర్తి చేస్తారని విశాఖ శ్రీ శారద పీఠాధిపతి షణ్మత స్థాపన ఆచార్య జగద్గురు శంకరాచార్య సంప్రదాయ శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు ఆశీర్వదించారు. తమ ట్రస్ట్ తలపెట్టిన ప్రాజెక్టును ఆశీర్వదించాలని ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ హరినాథ్ గుప్త బెలిదె ఆధ్వర్యంలో చీఫ్ అడ్వైజర్, వైశ్యరత్న, డాక్టర్ మల్లికార్జున్ పసుమర్తి , ఆర్గనైజింగ్ సెక్రటరీ వేముల కాశీ విశ్వనాథ్ బాబు తదితరుల బృందం స్వామివారిని కలిసింది. స్వామివారు ప్రాజెక్టు వివరాలు అడిగినప్పుడు చైర్మన్ హరినాథ్ గుప్త మాట్లాడుతూ, ప్రాజెక్టును విశదీకరించారు. మహాస్వామి వారు ఆశీర్వదిస్తూ, ప్రాజెక్టు అద్భుతంగా ఉందనీ, అనుకున్న సమయానికి ప్రాజెక్టును దిగ్విజయంగా పూర్తి చేస్తారని ఆశీర్వదించారు. సంకల్పం ప్రజా శ్రేయస్సు తో ముడిపడి ఉంటే దైవానుగ్రహం పుష్కలంగా లభిస్తుందని ప్రవచించారు. అయోధ్య ప్రాజెక్టును దిగ్విజయంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి దేవదేవత రాజశ్యామల అమ్మవారు అలాగే ఈశ్వర అనుగ్రహం లభిస్తాయని మహా స్వామివారు చైర్మన్ హరినాథ్ గుప్తను ప్రత్యేకంగా దీవించారు.

# ఘనంగా వెంకట రామారెడ్డి విగ్రహావిష్కరణ

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్టు 22(మీడియా టుడే ప్రతినిధి):**
రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి సందర్భంగా రాధిక ఎక్స్ రోడ్‌లో ఆయన విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. వెంకట రామారెడ్డి సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఆయన ఆదర్శాలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల కాపరులు రాష్ట్ర మహాసభలలో మల్లాపురం గొర్రెల మేకల పెంపక దారుల -కర్రె మల్లేశం చిన్నోల స్వామి

**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
గొర్రెల మేకల పెంపక దారుల సంఘం (జిఎంపిఎస్)30 సంవత్సరాల సందర్భంగా రాష్ట్ర 4వ మహాసభలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగచెర్లలో నిర్వహించారు. ఈ 30 సంవత్సరాలలో గొర్రెల పెంపకదారులు ఎదుర్కొన్న సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించారు. తుమ్మ చెట్లపై గొర్రెల కాపరులకు హక్కు కల్పించే 1016 జీవో నేత భూములు కేటాయించాలని 559 జీవో సాధించాం జీవాలకు నత్తల మందులు వ్యాక్సిన్లు సాధించాము ఇంకా మరిన్ని గొర్రెల కాపరులకు గుర్తింపు కార్డు 50 సంవత్సరాలు నిండిన గొర్రెల కాపరులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి ఈ సభలు నిర్వహిస్తున్నాము. యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గొర్రెల మేకల పెంపకదారులు కర్రె మల్లేశం , కర్రె చిన్నోళ్ల స్వామి, మోటే అంజయ్య, గౌడ యాదయ్య, కర్రె బీరప్ప, కర్రె చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కమలాపూర్--రామ్నగర్ రహదారిపై భారీ గుంత.. ప్రమాదాలకు ఆహ్వానం



**ములుగు జిల్లా, మీడియా టుడే:** కమలాపూర్ నుంచి రామ్నగర్ వెళ్లే ప్రధాన రహదారిపై భారీ గుంత ఏర్పడి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. రహదారి మధ్యలో ఏర్పడిన గుంత రోజురోజుకూ పెద్దదవుతుండటంతో ఈ మార్గంలో ప్రయాణించే రైతులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో గుంత సరిగా కనిపించకపోవడంతో వాహనాలు అందులో పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గుంత వద్ద ప్రమాద సూచికలు లేకపోవడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ రహదారి రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే ప్రధాన మార్గం కావడంతో సంబంధిత రోడ్డు అధికారులు వెంటనే స్పందించి గుంతను పూడ్చి, రహదారికి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందుగానే అధికారులు స్పందించి వాహనదారుల భద్రతకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మృతురాలి కుటుంబానికి బిరుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం సహాయం



**మీడియా టుడే, ఆగస్టు22/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ రవిందర్ రెడ్డి:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన మేకల అండాలు అమ్మ ఇటీవల మృతి చెందిన సందర్భంగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, బిరుకూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి తమ వంతు సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిరుకూరి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిరుకూరి ఫౌండేషన్ సభ్యులు చింతకింది వినయ్, కొమ్ము శ్రవణ్, అనిల్ గౌడ్, వడ్డెమాన్ తిల్లు, మేకల నరేష్ పాల్గొని మృతురాలి కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# ఇంటరాక్టివ్ 3డీపై అవగాహన సదస్సు




**ఉప్పల్, ఆగస్టు 22(మీడియా టుడే ప్రతినిధి)**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటరాక్టివ్ 3డీలో కెరీర్ అవకాశాలు'పై సెమినార్ నిర్వహించారు. క్రియేటివ్ కాలేజ్ ఆఫ్ మల్టీమీడియా అసిస్టెంట్ ప్రొఫెసర్ వినీలి వారణాసి 3డీ, ఏఆర్/వీఆర్, విజువలైజేషన్, మల్టీమీడియా రంగాల్లోని అవకాశాలను వివరించారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ డా. కె. విజయ్‌కుమార్ సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘ నాయకులకు సన్మానం



**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 22:**
రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్ ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఎన్నికైన గోసంగి సంఘ నాయకులు కలమడుగు తిరుపతి, నేరళ్ళ వినోద్ కుమార్, కలమడుగు రమేష్, మొలుగు వెంకటేష్ లను మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘానికి నిస్వార్ధంగా సేవ చేసి సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని నూతన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలిగేటి అనిల్, బర్కం మల్లేష్, రాకేష్ నాయక్, బత్తిని నాగరాజు, మారంపెల్లి రాణి సాయి కుమార్, మహేష్, రామచంద్రం, గంగారెడ్డి, రాంప్రసాద్, మహేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాజీపేటలో శ్రీరామ హృదయ కలశ యాత్ర



రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 22:
రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో శనివారం జీయర్ స్వామి సప్తతి తిరునక్షత్ర శ్రీరామ హృదయ కలశ యాత్ర సర్పంచ్ వాకిటి గంగారెడ్డి, ఉపసర్పంచ్ కాయితి సంజీవులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ధర్మ బద్ధమైన కోరికలు నెరవేరాలని, లోక కళ్యాణం జరుగాలనీ, దేశద్రోహులు, విదేశీ విద్రోహుల నుండి ధర్మం ధర్మపాలకులు రక్షించబడాలని యాత్ర నిర్వహించుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చిలుకమర్రి శ్యామసుందరాచార్యులు, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్, మారంపెల్లి గంగాధర్, కొత్తకొండ శ్రీనివాస్, మ్యాకల సరిత, జోగిన్ పెల్లి సుకన్య, సుప్రజ, మెండె గీత, వాకిటి సరిత, నిమ్మల లక్ష్మి, వాకిటి అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జీజీహెచ్ పైనుంచి దూకి రిమాండ్? ఖైదీ ఆత్మహత్యాయత్నం




నిజామాబాద్

( మీడియా టుడే ) ఆగస్ట్ 22.

పోలీసుల కట్టుదిట్టమైన భద్రతలో ఓ నిందితుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన నగరంలోని నిజామాబాద్ జిల్లా జనరల్ ఆస్పత్రిలో చోటుచేసుకుంది.జిల్లా జైలు నుంచి..వన్? టౌన్? పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు పోలీస్ స్టేషన్?లో లకావత్? రాజు అనే వ్యక్తిపై కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా అతడిని ఇటీవల సారంగపూర్? సెంట్రల్? జైలుకు తరలించారు. అయితే శనివారం సాధారణ వైద్యపరీక్షల్లో భాగంగా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అతడిని తీసుకొచ్చారు. అయితే జైలు పోలీసుల ఎస్కార్ట్ మధ్య ఉన్న లకావత్ రాజు వారిని తప్పించుకుని జీజీహెచ్? మూడో అంతస్తు నుంచి కిందికి దూకాడు. దీంతో అతడి తలకు,ఛాతిలో బలమైన గాయాలయ్యాయి. హఠాత్తుగా జరిగిన ఈ ఘటన నుంచి తేరుకున్న పోలీసులు వెంటనే రాజును జీజీహెచ్?లోని ఎమర్జెన్సీ వార్డులో చేర్పించారు. ప్రస్తుతం అతడికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన జీజీహెచ్?లో కలకలం రేపింది.

## కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు నీళ్లల్లో పోశారు.. మంత్రి పొంగులేటి.



**.నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 22..**
గత బీఆర్?ఎస్? ప్రభుత్వం కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి రూ.లక్ష కోట్లు నీళ్లల్లో పోశారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి ఆరోపించారు. నగరంలోని రాజీవ్?గాంధీ ఆడిటోరియంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రొసీడింగ్స్? అందజేశారు.అర్హులైన ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇల్లుపదేళ్ల క్రితం బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని..కానీ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి లబ్ధి చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. రాష్ట్రంలో నిజామాబాద్? జిల్లా కే అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్ట్? కట్టి రూ.కోట్ల నిధులు నీళ్లల్లో పోశారని అన్నారు. కానీ ఏనాడు కూడా పేదవారికి ఇళ్లు కట్టిద్దామని ఆలోచన అప్పటి బీఆర్?ఎస్? ప్రభుత్వానికి లేదన్నారు. పేదలకు మాయమాటలు చెప్పి పదేళ్లు పాలన సాగించిన బీఆర్ఎస్ వారి కార్యకర్తలకే పథకాలు అమలు చేసిందన్నారు. ఏడాదికి రెండు లక్షల చొప్పున పదేళ్లలో 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టి ఉంటే నేడు రాష్ట్రంలో ఆడబిడ్డలు బాధపడే పరిస్థితి

# నాచారం ప్రభుత్వ పాఠశాల వద్ద మృత్యువు ఉచ్చులా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్!

**250 మంది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం - గేటు పక్కనే ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్**
**భారీ శబ్దాలు, మెరుపులు, మంటలతో భయాందోళన**
**వర్షాకాలంలో మరింత ముప్పు.. తక్షణ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల డిమాండ్**
**ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా అధికారులు స్పందించాలి**






**ఉప్పల్, ఆగస్టు 22(మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం ప్రభుత్వ పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు చదువుకునే ఈ పాఠశాల ప్రధాన గేటు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో విద్యార్థుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రతిరోజూ విద్యార్థులు అదే మార్గంలో రాకపోకలు సాగిస్తుండటంతో పాటు పాఠశాల ప్రాంగణంలో ఆడుకునే పరిస్థితి ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

**గేటు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్.. భద్రత ప్రశ్నార్థకం**

పాఠశాల ప్రధాన గేటుకు సమీపంలోనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. చిన్నారులు ఆ ప్రాంతంలో సంచరించే సమయంలో తగిన భద్రతా చర్యలు లేకపోతే ప్రమాదానికి అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శబ్దాలు, మెరుపులు, మంటలతో భయం**

విద్యుత్ హెచ్చుతగ్గులు ఏర్పడిన సందర్భాల్లో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి పెద్ద శబ్దాలు, మెరుపులు, మంటలు కనిపిస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఇలాంటి ఘటనలతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు.

**వర్షాకాలంలో మరింత అప్రమత్తత అవసరం**

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యుత్ పరికరాల వద్ద అదనపు భద్రతా చర్యలు అవసరమని తల్లిదండ్రులు అంటున్నారు. విద్యార్థులు రాకపోకలు సాగించే ప్రాంతంలో విద్యుత్ భద్రతకు సంబంధించి ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే గుర్తించి సరిదిద్దాలని కోరుతున్నారు.

**విద్యుత్ శాఖతో పాటు విద్యాశాఖ స్పందించాలి**

ఈ సమస్యను విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించి విద్యుత్ శాఖతో పాటు విద్యాశాఖ అధికారులు కూడా స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు పాఠశాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రమాదం జరిగిన తర్వాత కాదు.. ముందే చర్యలు తీసుకోవాలి**

"విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి. ట్రాన్స్‌ఫార్మర్‌ను సాంకేతికంగా పరిశీలించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలి. విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ముప్పు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలి" అని తల్లిదండ్రులు కోరుతున్నారు.
250 మంది చిన్నారులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో ప్రమాదం చోటుచేసుకునే వరకు అధికారులు వేచి చూడకుండా విద్యుత్ శాఖ, విద్యాశాఖ, సంబంధిత అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.– సురేష్ ఇడపాక మేడ్చల్ జిల్లా బ్యూరో





# వికలాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## శాసనసభ్యుడు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి /మీడియా టుడే ఆగస్టు 22**
భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు విజయ్ భాస్కర్ కి ప్రభుత్వం సబ్సిడీ పథకం కింద జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన 2,70,000/- రూపాయల విలువ గల ఆటోను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,వికలాంగుల సంక్షేమం వారి ఆర్థిక స్వావలంబన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. వికలాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ సబ్సిడీతో అందజేసిన ఈ ఆటో ద్వారా విజయ్ భాస్కర్ స్వయం ఉపాధి పొందుతూ తన కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునే అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం విజయ్ భాస్కర్ తమకు ప్రభుత్వం ద్వారా ఆటో మంజూరు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆటో తమ కుటుంబ జీవనోపాధికి ఎంతో దోహదపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులు అలవర్చుకోవాలి

## చిగురుమామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు




**చిగురుమామిడి మండల రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 22**
ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని డిఐఈఓ సత్య వర్ధన్ రావు,సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ లు పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు శనివారం ఫ్రెషర్స్ డే (నూతన విద్యార్థుల స్వాగతోత్సవం) వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ఆకవరపు భవాని,డీఐఈఓ సత్యవర్ధన్ రావు ముఖ్య ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను అందిస్తున్నట్లు తెలిపారు కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక సదుపాయాలను, కాలేజీ సాధిస్తున్న ప్రగతిని వివరించారు విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు అన్ని రకాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సర్పంచ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు వేడుకల్లో భాగంగా సీనియర్ స్వాగతం పలికారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులంతా ఉత్సాహంగా కేరింతలు కొడుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు సత్యనారాయణ,మహేందర్ కుమార్,రాజేశ్వర్ రావు,కుమార్,అధ్యాపకులు జనార్ధన్, ఇల్లందుల సంపత్ కుమార్, రవికుమార్,గోవర్ధన్, మహేందర్, చంద్రశేఖర్, కృష్ణమోహన్, అనిత, స్వరూప, మమత, కవిత, వాలీ పాషా, తిరుపతి,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103